


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 21 మే 2024 | హైదరాబాద్
సంపుటి 17 | సంచిక 174
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం
శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, వైశాఖ మాసం శుద్ధ. త్రయోదశి సా.4.40, స్వాతి పూర్తి, వర్జ్యం ఉ.11.18 నుంచి 1.02 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.06 నుంచి 8.57 వరకు తిరిగి రా.10.49 నుంచి 11.34 వరకు

## మా కూటమికి 400 సీట్లు పక్కా! : మోడీ



2 లో

- ఆ పార్టీ మ్యానిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర!
- నేను మైనారిటీలకు వ్యతిరేకంగా ఒక్కసారి కూడా మాట్లాడలేదు
- మైనారిటీలతో విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు
- దక్షిణాదిలో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించడం ఖాయం
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఎక్కువ మందికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన పార్టీ మాదే

మైనారిటీలకు వ్యతిరేకంగా తాను ఎప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ప్రధాని మోదీ అన్నారు. అయితే ఎవరినీ ప్రత్యేక పౌరులుగా అంగీకరించేందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. బీజేపీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా ప్రవర్తించలేదని గుర్తు చేశారు. మైనారిటీలపై ప్రధాని మోదీ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా ప్రముఖ వార్తాసంస్థ పీటీఐ వీడియోస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.

రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తిని కాంగ్రెస్ నిరంతరం ఉల్లంఘిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాలతో మైనారిటీలను ప్రసన్నం చేసుకునేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి.

## ఇరాన్ అధ్యక్షుడు రైసీ మృతి



6 లో

- అధ్యక్షుడి మరణం చమురు మార్కెట్లలో అస్థిరత
- చమురు, గోల్డ్, స్టాక్ మార్కెట్‌పై ప్రభావం?

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో హఠాన్మరణం చెందడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడి మరణం చమురు మార్కెట్లలో అస్థిరతను కలిగిస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు.

## కౌంటింగ్ టైంలో హింసాత్మక ఘటనలు జరగొచ్చు




3 లో

- ఎన్నికల సంఘానికి ఇంటిలిజెన్స్ నివేదిక
- ఆయా ప్రాంతాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన ఈసీ

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## ఏపీలో 33 చోట్ల హింసాత్మక ఘటనలు

- డీజీపీకి సిట్ నివేదిక అందజేత
- 150 పేజీలతో కూడిన నివేదికను డీజీపీకి అందించిన సిట్
- ఏపీలో పోలింగ్ రోజున, ఆ తర్వాత హింసాత్మక ఘటనల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటు
- తిరుపతి, పల్నాడు, అనంతపురం జిల్లాల్లో జరిగిన ఘటనలపై సిట్ దర్యాప్తు



3 లో

పల్నాడు, తిరుపతి, అనంతపురం జిల్లాల్లో పోలింగ్ రోజున, ఆ తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై సిట్ దర్యాప్తు జరిపింది. ఈ మేరకు 150 పేజీలతో ప్రాథమిక నివేదిక రూపొందించిన సిట్ ఆ నివేదికను నేడు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాకు సమర్పించింది. సిట్ చీఫ్ వినీత్ బ్రిజ్ లాల్ నేడు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తాను కలిసి నివేదికను అందించారు.

## ధాన్యం కొనుగోలు బాధ్యత కలెక్టర్లదే



6 లో

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలివే
- తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది

సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయం.
ఎంఎస్‌పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం. సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్. నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు.

## అంతా ఇంతే!




ఇక అన్నీ డబుల్ ఇంజన్ ఎన్నికలు అని చెప్పండి సార్

## కొత్త ఫైర్ బ్రాండ్ ఎవరు?

- తెలంగాణపై దృష్టి సారించిన కాంగ్రెస్ అధిష్టానం
- జోడు పదవుల్లో సీఎం రేవంత్ రెడ్డి
- సమర్థవంతమైన నేత ఎంపిక కోసం కసరత్తు

తెలంగాణలో కాంగ్రెస్ తమ కొత్త ఫైర్ బ్రాండ్ పై దృ్ాష్టి సారించింది. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా జోడు పదవుల్లో రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్ష పదవికి సమర్థుడైన వ్యక్తిని కాంగ్రెస్ అధిష్టానం అన్వేషిస్తోంది. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ అధిష్టానం అంచనాలకు మించి రేవంత్ రెడ్డి రాణించారు.



6 లో

## ఏపీలో ఇసుక దందాపై సుప్రీం సీరియస్



6 లో

- ప్రత్యేకంగా స్వతంత్ర కమిటీ వేయాలని ఆర్డర్
- ఎన్జీటీ ఆదేశాల ఆధారంగా సుప్రీం ఆగ్రహం
- ఇప్పుడు తెలంగాణలోనూ అదే తరహా తీర్పు రాబోతోందా?

## మళ్లీ కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

- రిమాండ్‌ను జూన్ 3 వరకు పొడిగించిన రౌస్ అవెన్యూ కోర్టు
- జ్యుడీషియల్ రిమాండ్‌ను పొడిగిస్తూ జడ్జి కావేరీ బవేజా ఉత్తర్వులు
- రెండు నెలలుగా తీహార్ జైల్లో కవిత

ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. జ్యుడీషియల్ రిమాండ్ నేటితో ముగియనుండటంతో అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు... జూన్ 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ తీర్పు వెలువరించింది.



2 లో



# వైఎస్ జగన్ ప్రమాణ స్వీకారం డేటూ, టైమ్ ఫిక్స్

అమరావతి: ఏపీ ఎన్నికల పోలింగ్ ముగిసి వారం దాటిపోయింది. మరో రెండువారాల్లో విజయం ఎవరిదనేదీ తేలిపోనుంది. అయితే పోలింగ్ ముగిసిన నాటి నుంచి విజయంపై ఏ పార్టీ లెక్కలు వారు వేసుకుంటున్నారు. గెలువు మాదంటే మాదంటూ ప్రెస్ మీట్లు పెట్టిమరీ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సైతం తమదే విజయమని ధీమా వ్యక్తం చేశారు. అంతటితో ఊరుకోకుండా వైఎస్ జగన్ ప్రమాణస్వీకారం డేట్ అండ్ టైమ్ కూడా చెప్పేస్తున్నారు. మరి వైవీవి కాన్ఫిడెన్సో.. ఓవర్ కాన్ఫిడెన్సో జూన్ నాలుగో తేదీన తేలనుంది. ఏపీలో ఎన్నికల పోలింగ్ పూర్తన తర్వాత.. అన్ని పార్టీలూ విజయంపై ధీమా వ్యక్తం చేస్తున్నాయి. భారీగా జరిగిన పోలింగ్ తమకు అనుకూలమని వైసీపీ చెప్తుంటే.. ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శమని టీడీపీ కూటమి చెప్తోంది. అయితే.. రూరల్ ఓట్లు, మహిళలు, వృాఎద్దులు తమవైపే ఉన్నారని వైసీపీ ధీమాగా ఉంది. ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సైతం 2024 ఎన్నికల్లో తమదే విజయమని ధీమావ్యక్తం చేశారు. విజయవాడలోని ఐప్యాక్ కార్యాలయాన్ని సందర్శించిన సమయంలో వచ్చే ఎన్నికల్లో 2019 కంటే ఎక్కువ సీట్లు సాధిస్తామని వైఎస్ జగన్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరోవైపు వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, వైవీ సుబ్బారెడ్డి సైతం ఈసారి గెలువు మాదే అంటున్నారు.

ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో తమకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై వైవీ సుబ్బారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 2024 ఎన్నికల్లో వైసీపీ విజయం ఖాయమని వైసీపీ నేత, ఎంపీ, వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఈసారి ఎన్నికల్లో వైసీపీ 150 సీట్లు గెలవబోతోందని జోస్యం చెప్పారు.

# మళ్లీ కవిత జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు

**● జూన్ 3 వరకు జైల్లోనే తెరాస నాయకురాలు**

**● కవితకు ఎందుకు బెయిల్ రావడం లేదని సర్వత్రా చర్చ**

ఢిల్లీ... ఢిల్లీ లిక్కర్ పాలసీ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ రిమాండ్‌ను రౌస్ అవెన్యూ కోర్టు పొడిగించింది. జ్యుడీషియల్ రిమాండ్ నేటితో ముగియనుండటంతో అధికారులు కోర్టులో హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న కోర్టు... జూన్ 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ తీర్పు వెలువరించింది. ఢిల్లీ మద్యం పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన నేపథ్యంలో ఆమె ప్రస్తుతం తిహార్ జైల్లో ఉంటున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కవిత పాత్రను ప్రస్తావిస్తూ ఇటీవల ఈడీ చార్జిషీట్ దాఖలు చేసింది. మరోవైపు ఈడీ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ కవిత దాఖలు చేసిన పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు ఈ నెల 24న విచారణ చేపట్టనుంది.

**ఢిల్లీ లిక్కర్ స్కాం ఏంటి?**

ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్ కోరుతూ కోర్టులు ఆశ్రయించారు. ఈ కేసుల్లో కవితకు బెయిల్ రాలేదు. అరెస్టై రెండు నెలలు దాటినా ఆమెకు బెయిల్ రాలేదు. కవిత బెయిల్ పిటిషన్లపై దర్యాప్తు సంస్థలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. కవితకు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టులను అభ్యర్థిస్తున్నాయి దర్యాప్తు సంస్థలు. కవిత దాఖలు బెయిల్ పిటిషన్ ను మే 6న కోర్టు తిరస్కరించింది.

2021 వరకు దిల్లీలో ప్రభుత్వమే మద్యం విక్రయించేది. అయితే, దీన్ని ప్రైవేటుకు అప్పగించేందుకు 2021లో దిల్లీలోని ఆప్ సర్కారు కొత్త లిక్కర్ పాలసీని తీసుకొచ్చింది. ఈ కొత్త విధానం రూపకల్పనలో దిల్లీ ఎక్సైజ్ మంత్రి మనీష్ సిసోదియా నిర్వేతుకంగా, ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారని, మొత్తంగా ఈ కొత్త విధానంతో ప్రభుత్వ ఖజానాకు రూ.580 కోట్ల కంటే ఎక్కువే నష్టం జరిగిందని అప్పటి దిల్లీ చీఫ్ సెక్రటరీ నరేష్ కుమార్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ కు నివేదిక పంపారు.

కొంతమంది లిక్కర్ వ్యాపారులకు డిస్కౌంట్లు, లైసెన్సు ఫీజుల్లో మినహాయింపులు లాంటి మేలు చేసేందుకు వారి నుంచి ఆప్ నాయకులు ముడుపులు తీసుకున్నారని నివేదికలో ఆరోపించారు. ఈ రిపోర్టును మొదట కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి అప్పగించారు. ఈ వివాదంపై 2022 ఆగస్టులో



మనీ లాండరింగ్ ఆరోపణలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కూడా కేసు నమోదుచేసింది. కవిత పేరు ఎలా బయటకు వచ్చింది? ఈ లిక్కర్ పాలసీ రూపకల్పనలో మనీష్ సిసోదియా, అరవింద్ కేజ్రీవాల్‌లతోపాటు కవితకు కూడా ప్రమేయముందని మొదట బీజేపీ నాయకులు ఆరోపణలు చేశారు. దిల్లీ మాజీ ఎమ్మెల్యే మంజీందర్ సింగ్ సిర్సా మొదట కవిత పేరును ప్రస్తావించారు. ఆ తర్వాత తెలంగాణ బీజేపీ నాయకులూ తరచూ ఆరోపణలు చేయడం మొదలుపెట్టారు.

# ఎన్నికల సంఘాన్ని వదల్లేదుగా




**● ఏపీలో కులాల వారీగా ఓటర్ల వివరాలను ప్రకటించిందని వైరల్ ● ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా క్లారిటీ ● తప్పుడు సమాచారంతో మోసపోవద్దని ప్రజలకు సూచన ● అబద్ధాలు కాకుండా సత్యాన్ని ప్రచారం చేయాలని వినతి**

అమరావతి ... ఏపీలో ఎన్నికల పోలింగ్ ముగిసి వారం రోజులు దాటిపోయింది. మే 13వ తేదీ ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలకు పోలింగ్ ముగిసింది. అయితే ఓటింగ్ ముగిసిన నాటి నుంచి అనేక విషయాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వైసీపీ గెలుస్తోందని కొన్ని.. లేదు టీడీపీ కూటమి గెలుస్తోందని మరికొన్ని పోస్టులు నెట్టింట వైరల్ అవుతున్నాయి. పలు మీడియా సంస్థల లోగోలను ఎడిట్ చేసి మరీ.. ఫేక్ వార్తలను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లో కులాల వారీగా ఓటర్ల వివరాలు అంటూ ఓ పోస్టు నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఏపీలో కులాల వారీగా ఓటర్ల వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించిందంటూ ఓ పోస్టు ఆన్‌లైన్‌లో సర్క్యులేట్ అవుతోంది. అయితే దీనిపై ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా స్పందించారు.

ఆంధ్రప్రదేశ్‌లో కులాలవారీగా ఓటర్ల వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించిందంటూ వైరల్ అవుతున్న వార్త ఫేక్ అని ఏపీ సీఈవో ముకేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా పంచుకున్నారు. ఎన్నికల సంఘం కులాలవారీగా ఓటర్ల వివరాలు విడుదల చేయలేదని ఏపీసీఈవో తన ట్వీట్లో స్పష్టం చేశారు. ఇదంతా అబద్ధపు ప్రచారమని తేల్చారు. ఫ్యాక్ట్ చెకింగ్ తర్వాత సోషల్ మీడియాలో షేర్ చేస్తున్న సమాచారం తప్పని తేలిందని ఏపీ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ తన ట్వీట్లో పేర్కొన్నారు. ఇదంతా కల్పితమని స్పష్టం చేశారు. నిజాలను, వాస్తవాలను మాత్రమే సోషల్ మీడియాలో పంచుకుందామని.. ఇలాంటి అబద్ధాలను కాదంటూ ఏపీసీఈవో కార్యాలయం తన అధికారిక ట్విటర్ ఖాతాలో పోస్ట్ చేసింది.

వైరల్ అవుతున్న పోస్టులో ఏయే సామాజిక వర్గాల ఓటర్లు ఎంతమంది ఉన్నారనే వివరాలు రాసుకొచ్చారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఎన్నికల సంఘం ఈ వివరాలు ప్రకటించిందంటూ సోషల్ మీడియాలో షేర్ చేసి తప్పుదోవ పట్టించేందుకు కొంతమంది ప్రయత్నించారు. ఇప్పటికే ఎగ్జిట్ పోల్స్ దగ్గర నుంచి రాజకీయ నేతల ర్యాలీల వరకూ ప్రతి అంశాన్ని తప్పుదోవ పట్టిస్తుండగా.. ఇప్పుడు ఏకంగా ఎన్నికల సంఘం పేరునే వాడుకుంటూ ఫేక్ ప్రచారం చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. మరి ఎన్నికల కౌంటింగ్ పూర్తయ్యే వరకూ ఇలాంటివి ఇంకెన్ని ఫేక్ ప్రచారాలు వస్తాయో చూడాలి మరి. అదేవిధంగా సోషల్ మీడియాలో ఫార్వార్డ్ అయ్యే ప్రతి విషయం నిజమని అనుకోకుండా.. నిజనిర్ధారణ చేసుకోవాలి మరి.

# మా కూటమికి 400 సీట్లు పక్కా! : మోడీ

**● ఆ పార్టీ మ్యానిఫెస్టోలో ముస్లిం లీగ్ ముద్ర! ● నేను మైనారిటీలకు వ్యతిరేకంగా ఒక్కసారి కూడా మాట్లాడలేదు ● మైనారిటీలతో విపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు ● దక్షిణాదిలో అతిపెద్ద పార్టీగా బీజేపీ అవతరించడం ఖాయం ● ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలు ఎక్కువ మందికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన పార్టీ మాదే**



హైదరాబాద్ ... మైనారిటీలకు వ్యతిరేకంగా తాను ఎప్పుడూ ఒక్క మాట కూడా మాట్లాడలేదని ప్రధాని మోదీ అన్నారు. అయితే ఎవరినీ ప్రత్యేక పౌరులుగా అంగీకరించేందుకు తాను సిద్ధంగా లేనని స్పష్టం చేశారు. బీజేపీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకంగా ప్రవర్తించలేదని గుర్తు చేశారు. మైనారిటీలపై ప్రధాని మోదీ విద్వేషపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో ప్రధాని మోదీ తాజాగా ప్రముఖ వార్తాసంస్థ పీటీఐ వీడియోస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో క్లారిటీ ఇచ్చారు.

రాజ్యాంగంలోని లౌకిక స్ఫూర్తిని కాంగ్రెస్ నిరంతరం ఉల్లంఘిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాలతో మైనారిటీలను ప్రసన్నం చేసుకునేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఆ ప్రయత్నాలను బట్టబయలు చేయడమే నా ఎన్నికల ప్రసంగాల లక్ష్యం. మైనారిటీలకు వ్యతిరేకంగా నేను ఒక్క మాట కూడా మాట్లాడలేదు. నేను కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నాను. కాంగ్రెస్ రాజ్యాంగానికి విరుద్ధంగా పనిచేస్తోంది. భారత రాజ్యాంగ నిర్మాతలు బీఆర్ అంబేడ్కర్, జవహర్ లాల్ నెహ్రూ మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూడదని నిర్ణయించారు. ఆ నిర్ణయాన్ని విపక్షాలు ఉల్లంఘిస్తున్నాయి. రాజ్యాంగ ఉల్లంఘనను ప్రజలకు తెలియజేయడం నా బాధ్యత. బీజేపీ ఎప్పుడూ మైనారిటీలకు వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయాలు చేస్తోంది. నేను సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని నమ్ముతాను. మేము ఎవరినీ ప్రత్యేక పౌరులుగా అంగీకరించడానికి సిద్ధంగా లేము. అందరినీ సమానంగా పరిగణిస్తాం అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. హిందువుల సంపదను కాంగ్రెస్ నిజంగా ముస్లింలకు ఇస్తుందని మీరు నమ్ముతున్నారా? లేదా అది ప్రచార ప్రచార అస్త్రమా? అన్న ప్రశ్నకు మోదీ దీటుగా బదులిచ్చారు. తాను చేయని వ్యాఖ్యలపై అసత్య ప్రచారాన్ని విపక్షాలు చేశాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో వెలువడిన రోజే అందులో ముస్లిం లీగ్ ముద్ర ఉందని తాను చెప్పానని గుర్తు చేశారు. ఆ రోజే కాంగ్రెస్ పార్టీ తన వ్యాఖ్యలపై స్పందించాల్సిందని, కానీ మౌనంగా ఉండిపోయిందని ఎద్దేవా చేశారు. అందుకే రిజర్వేషన్లపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తనకు అనిపించిందని చెప్పుకొచ్చారు.

టెండర్లలో మైనార్టీలకు రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. వంతెనల నిర్మాణంలో రిజర్వేషన్లు అంటే ఎలా? దేశ అభివృద్ధి ఏమవుతుంది. 2006లో జాతీయ అభివృాఎద్ధి మండలి సమావేశంలో దేశ వనరులపై ముస్లింలకే మొదటి హక్కు అని మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. ముస్లింలందరినీ ఓబీసీ రిజర్వేషన్ కేటగిరీ కిందకు తీసుకురావాలని కర్ణాటకలో కొలువుదీరిన కాంగ్రెస్ సర్కార్ నిర్ణయించింది. ఇలాగే కాంగ్రెస్ పార్టీ ఓబీసీల రిజర్వేషన్లను దోపిడీ చేస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం రాజ్యాంగంలోకి లౌకిక వాద స్ఫూర్తిని నాశనం చేస్తోంది. నేను రాజ్యాంగ స్ఫూర్తిని పునరుద్ధరించాలనుకుంటున్నాను. అన్నారు మోడీ

2024 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు దాటుతుందని ప్రధాని మోదీ మరోసారి ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని జోస్యం చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి బలం లేదని విపక్షాలు అపోహలు సృాఎష్టించారని విమర్శించారు. '2019 లోక్ సభ ఎన్నికల్లో దక్షిణాదిలో బీజేపీ అతి పెద్ద పార్టీగా అవతరించింది. 2024 లోక్సభ ఎన్నికల్లో దక్షిణాదిలో అతిపెద్ద పార్టీగా ఉంటుంది. బీజేపీ మిత్రపక్షాలు గతంలో కంటే ఈ సారి దక్షిణాదిలో మరిన్ని సీట్లు గెలుచుకుంటాయి. దక్షిణాదిలో ఎన్డీఏ సీట్లు, ఓట్లు పెరుగుతాయి.' అని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు.

తూర్పు భారతదేశంలోనూ బీజేపీకి ప్రజల నుంచి పెద్దఎత్తును మద్దతు లభిస్తోందని ప్రధాని మోదీ తెలిపారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బీజేపీకి మద్దతు ఉందని, అయితే తూర్పు, దక్షిణాది నుంచి ఎక్కువ సీట్లు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. విపక్ష ఇండియా కూటమి పలు రాష్ట్రాల్లో ఖాతా తెరవడానికి కూడా ఇబ్బందులు పడుతోందని ఎద్దేవా చేశారు.

'2024 లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీఏ 400 సీట్లు దాటుతుందని అంచనా వేశాం. ఇప్పుడు నాలుగు దశల ఓటింగ్ పూర్తయిన తర్వాత మా అంచనా సరైనదేనని అర్థమయ్యింది. మా అంచనా కంటే ప్రజల సంకల్పం బలంగా ఉందని నేను నమ్మకంగా చెప్పగలను. అర్బన్, పురుషాధిక్యత, ఉత్తరాది పార్టీ అని బీజేపీపై విపక్షాలు పుకార్లు సృాఎష్టిస్తుంటాయి. బీజేపీని బనియా బ్రాహ్మణ పార్టీ అని విపక్షాలు విమర్శిస్తుంటాయి. కానీ అత్యధిక సంఖ్యలో దళిత, ఓబీసీ, ఎస్టీ ఎంపీ/ఎమ్మెల్యేలు కలిగిన ఉన్న పార్టీ బీజేపీ' అని మోదీ అన్నారు.

రాజ్యాంగం తన జీవిత గమనానికి దిక్సూచి అని ప్రధాని మోదీ అభివర్ణించారు. లోక్సభ ఎన్నికల్లో ఎన్డీఏ సర్కార్ 400సీట్లకు పైగా గెలిస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని విపక్షాలు చేస్తున్న ఆరోపణలపై స్పందించారు. 'ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ చెందిన ఎక్కువ మందికి మంత్రివర్గంలో స్థానం కల్పించిన పార్టీ బీజేపీ. భారత దేశానికి దళిత, గిరిజన రాష్ట్రపతిని అందించిన పార్టీ బీజేపీ. మతప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం సరికాదు. రాజ్యాంగం, దాని రూపకర్తలు మత ప్రాతిపదికన రిజర్వేషన్లు కోరుకోలేదు. రాజ్యాంగాన్ని అవమానించిందే కాంగ్రెస్ పార్టీ. స్వతంత్ర భారత దేశ చరిత్రలో రాజ్యాంగాన్ని ఉల్లంఘించి, ప్రజాస్వామ్యాన్ని అణిచివేసింది కాంగ్రెస్ పార్టీయే' అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

'వారి నాయకుడే అంగీకరించారు'

అవినీతిపై పోరాటం చాలా తీవ్రమైనదని, దానిని అరికట్టేందుకు దర్యాప్తు సంస్థలు ఎవరి జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా పనిచేసేస్తున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. ' అంబానీ, అదానీ నుంచి డబ్బులు అందితే కాంగ్రెస్ నేతలు వారి గురించి మాట్లాడరన్న వ్యాఖ్యలను ఆ పార్టీ అగ్రనాయకుడు అధీర్ రంజన్ చౌదరీ అంగీకరించారు. గత కొన్నేళ్లుగా అంబానీ- అదానీల గురించి మాట్లాడిన యువరాజు(రాహుల్ను ఉద్దేశించి) అకస్మాత్తుగా ఎందుకు మాట్లాడలేదు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీలను దూషిస్తూ టీడీపీపై వైసీపీ నెపం నెట్టేస్తోంది

**● కులాలు, మతాల మధ్య వర్గ వైషమ్యాలు సృష్టించాలని జగన్ రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నారు ● టీడీపీకి సంబంధం లేని వ్యక్తులు టీడీపీ పేరుతో జనాన్ని దూషిస్తున్నారు ● తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని వర్గ వైషమ్యాలు సృష్టిస్తున్న వైసీపీ నాయకుడు మన్విత్ కృష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి ● టీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య ● సోషల్ మీడియాలో టీడీపీపై వైసీపీ చేస్తున్న అనుచిత పోస్టులపై సిఐడి డిజికి తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు**




వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకొని కులాల మధ్య వైషమ్యాలు సృాఎష్టిస్తున్న వైసీపీ నాయకుడు మన్విత్ కృాఎష్ణారెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐడి డిజికి తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు.

సోమవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య నేతృాఎత్వంలోని బృాఎందం మంగళగిరి ఏపి సిఐడి కార్యాలయంలో డిజి సంజయ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూఓడిపోతున్నామిన తెలిసి సోషల్ మీడియాలో మాపై తప్పుడు పోస్టులు పెట్టిస్తున్నారు. తాడేపల్లి ప్యాలెస్ ఆజ్ఞతో మా పార్టీకి సంబంధం లేని రామాల మన్విత్ కృాఎష్ణారెడ్డి అనే వైసీపీ నాయకుడు మా పార్టీ కండువా కప్పుకొని వర్గ వైషమ్యాలు సృాఎష్టిస్తున్నాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను దూషిస్తున్న రామాల మన్విత్ రెడ్డిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి. ఇటువంటి వ్యక్తులను నడిపిస్తున్న, ప్రోత్సాహిస్తున్న వారిని సీట్ గుర్తించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. అయినా వైసీపీ నేతలకు సిగ్గు రావడం లేదు. ఐదేళ్లు ఇటువంటి వ్యక్తులను పెట్టుకొని, నీచ రాజకీయాలు చేసి బ్రతికారు. ఇక వైసీపీ భవిష్యత్ ఖతం అయిపోయింది. లండన్ నుండి జగన్ రెడ్డి తిరిగొస్తాడో లేదోనని సందేహం ఉంది.

తిరిగి రాష్ట్రానికి వస్తాడో లేక నీరవ్ మోదీ, విజయ్ మాల్యాలా అక్కడే ఉండిపోతాడోననే ఆందోళన మాలో ఉంది. జగన్ రెడ్డి తప్పకుండా తిరిగి రాష్ట్రానికి రావాలి. వచ్చి ప్రతిపక్షంలో కూర్చొని తెలుగుదేశం ప్రభుత్వం వైభవాన్ని, ప్రాభల్యాన్ని రుచి చూడాలని వర్ల రామయ్య అన్నారు.

సీఐడి డిజిని కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టిబాబు, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తెదేపా రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, హెచ్ఆర్డీ మెంబర్ ఎస్సీ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# అరుణాచలేశ్వరుని సేవలో మంత్రి రోజా



అమరావతి.. , సూర్య ప్రత్యేక ప్రతినిధి : పేదలకు ప్రేమతో సేవ చేసే వారికెప్పుడూ భగవంతుడు తోడుగా ఉంటాడని మంత్రి రోజా అన్నారు. సోమవారం మంత్రి రోజా అరుణాచలేశ్వరుని గిరిప్రదక్షిణ చేసుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరుణాచలేశ్వరుని ఆశీస్సులతో జగనన్న మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని నేను మళ్ళీ మూడవ సారి ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధించి ప్రజలకు మరింత సేవ చేసే అవకాశాన్ని కలిగించాలని కోరుకున్నట్లు చెప్పారు. నాలుగేళ్ళుగా నగరిలో నాపై కోవర్టులతో కలిసి కుట్రలు చేశారు. దుష్ప్రచారం చేశారు. కానీ అభివృాఎద్దే లక్ష్యంగా పనిచేశాను. జనం నాకు అండగా నిలిచారు. నా విజయానికి వెన్నుదన్నుగా నిలిచారు. ప్రజల మద్దతుతో నేను మూడవసారి ఎమ్మెల్యే గా గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయం. కూటమి కుట్రలు, కుయుక్తులకు చెక్ పెట్టిన జనం జగనన్నకు మద్దతుగా నిలిచిన పేదలు. ప్రజల మద్దతు, దేవుని ఆశీస్సులు జగనన్నకే ఉందని, జూన్ 9న సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమని స్పష్టం చేశారు.

## ఎవరు ఎవరిపై దాడి చేశారో వీడియోలు,

# ప్రజా సాక్ష్యాలు ఉన్నాయి



అమరావతి.. ఏపీలో పోలింగ్ నాడు, అనంతరం జరిగిన హింసపై టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ స్పందించారు. అధికారులను మార్చిన చోటే ఘర్షణలు జరిగాయని వైసీపీ ఆరోపిస్తోందని అన్నారు. టీడీపీ నేతలే తమపై దాడి చేశారని వైసీపీ నేతలు అంటున్నారని... ఎవరు ఎవరిపై దాడి చేశారో వీడియోలు, ప్రజా సాక్ష్యాలు ఉన్నాయని స్పష్టం చేశారు. కొందరు పోలీసులు వైసీపీతో కుమ్మక్కై టీడీపీ కార్యకర్తలపై దౌర్జన్యాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న పల్నాడును వైసీపీ నేతలు వల్లకాడు చేశారని ధూళిపాళ్ల మండిపడ్డారు. అధికారం కోల్పోతున్నామనే అక్కసుతో దాడులు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో గెలవాలని ఓటర్లను భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. ఓటమి భయంతో విపక్షాలపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.

## మీడియా ప్రతినిధులను

# భయపెట్టే చర్యలు సరికావు



విశాఖపట్నం : విశాఖపట్నం బర్మా కాలనీలో సుంకర ధనలక్ష్మి కుటుంబంపై దాడి ఘటనలో బాధితులు చెప్పిన విషయాలను, వారు చేసిన ఆరోపణలను మీడియాలో ప్రసారం చేయడాన్ని నేరంగా పరిగణించడం అప్రజాస్వామికం అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ విమర్శించారు. బాధితుల వేదనను ప్రసారం చేయడం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. బాధితులెవరైనా, బాధించేది ఎవరైనా నిర్భయంగా ప్రజలకు తెలియజేయడం మీడియా బాధ్యత. వాక్ స్వాతంత్ర్యపు హక్కు, భావ ప్రకటన స్వేచ్ఛను అనుసరించి వార్తలను, జరుగుతున్న పరిణామాలను, మీడియా సమాజానికి చేరవేస్తూ ఉంటుంది. కానీ విశాఖ ఘటన నేపథ్యంలో ఈనాడు, ఆంధ్రజ్యోతిపైనా, వాటి ప్రతినిధులపైనా కేసులు నమోదు చేయడం అసమంజసం. వైసీపీ పాలన మొదలైనప్పటి నుంచి రాష్ట్రంలో మీడియాకు రకరకాల రాజకీయ రంగు పులిమి వర్గాలుగా విభజించారు. మీడియా నియంత్రణకు జీవో నెం.1 తీసుకువచ్చారు. బాధితులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించినందుకు విశాఖ నార్త్ నియోజకవర్గం కూటమి అభ్యర్థి విష్ణుకుమార్ రాజుపైనా కేసు నమోదు చేయడం చూస్తే, ఈ కేసులు పూర్తిగా రాజకీయ ప్రేరేపితం అని అర్థమవుతోంది. సుంకర ధనలక్ష్మి కుటుంబంపై దాడి చేసిన వారెవరో, అందుకు గల కారణాలు ఏమిటో పోలీసులు ప్రజల ముందు పెట్టాలి. ఎన్నికల అనంతరం జరిగిన హింసగా పరిగణించి ప్రత్యేక విచారణ చేయించాలి అని నాదెండ్ల మనోహర్ డిమాండ్ చేశారు.

## ఏపీలో హింసాత్మక

# ఘటనల వెనుక చంద్రబాబు



అమరావతి : ఏపీలోని పల్నాడులో పోలింగ్ రోజున, తరువాత జరిగిన అల్లర్ల వెనుక చంద్రబాబు ఉన్నారని మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. హింసాత్మక ఘటనలపై విచారణ జరువుతున్న సిట్ బృాఎందాన్ని కలిసి పలు అంశాలను వివరించి ప్రతిపక్ష నాయకులు, పోలీసుల తీరుపై ఫిర్యాదు చేశారు. పోలింగ్ రోజున బందోబస్తులో పోలీసు యంత్రాంగం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపోతున్నామని తెలిసే చంద్రబాబు హింసను ప్రోత్సహించారని ఆరోపించారు. దాడుల వెనుక చంద్రబాబు, పవన్, పురందేశ్వరి కుట్రలు చేశారనే అనుమానాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. సత్తెనపల్లి నుంచి మూడుసార్లు పోటీ చేశానని, ఇలాంటి హింసాత్మక ఘటనలు ఏనాడు చోటుచేసుకోలేదని అన్నారు. పోలింగ్, పోలీసు సిబ్బంది కొంతమంది టీడీపీ నాయకులకు డబ్బులకు లొంగిపోయారని ఆరోపించారు

# ఓటు వేసేందుకు రూ.5 వేలు తీసుకున్న




అమరావతి.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల పోలింగ్ ఈ నెల 13న పూర్తికాగా.. ప్రజలతో పాటుగా ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టీచర్లు, వివిధశాఖల ఉద్యోగులు, పోలీసులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన సంగతి తెలిసిందే. అయితే ఎస్సై తన పోస్టల్ బ్యాలట్ ఓటును అమ్ముకొని చిక్కుల్లో పడ్డారు. ప్రకాశం జిల్లా కురిచేడుకు చెందిన ఖాజాబాబు గుంటూరు జిల్లా మంగళగిరి టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా పనిచేస్తున్నారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా ఆయన మంగళగిరి వచ్చారు. అయితే ఆయన ఓటు మాత్రం సొంత ఊరు కురిచేడులో ఉంది. ప్రాథమికంగా అందుతున్న సమాచారం ప్రకారం.. ఖాజాబాబు బంధువులు తమ ఓట్లు వేసేందుకు ఓ పార్టీ నుంచి ముందే ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. ఖాజాబాబుతో కూడా ఓటు వేయిస్తానని బంధువులు రూ.5వేలు తీసుకున్నారట.. ఆ డబ్బును ఎస్సైకి ఆన్‌లైన్‌లో ద్వారా పంపారట. ప్రకాశం జిల్లా పోలీసులకు సదరు నాయకుడు డబ్బులు పంపిణీ చేస్తూ అడ్డంగా దొరికిపోయాడు. అతడ్ని పోలీసులు ప్రశ్నించగా.. ఎవరెవరికి ఎంత డబ్బులు ఇచ్చింది వివరాలు బయటపెట్టాడు. ఈ క్రమంలోనే ఎస్సై ఖాజాబాబు డబ్బులు కూడా వారి బంధువులకు ఇచ్చానని చెప్పడంతో.. పోలీసులు వారిని ప్రశ్నించారు. దీంతో ప్రకాశం జిల్లా పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా తీసుకున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద ఎస్సై ఖాజాబాబుపై చర్యలు తీసుకోవాలని గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీకి నివేదిక ఇచ్చారు. ఆ వెంటనే ఖాజాబాబును సస్పెండ్ చేస్తూ ఐజీ త్రిపాఠీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సస్పెన్షన్ వ్యవహారంపై ఎస్సై ఖాజాబాబు స్పందించాల్సి ఉంది.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
21 మే 2024

సంపాదకీయం
editpage@suryaa.com

# ప్రపంచాన్ని ఆవరిస్తున్న యుద్ధ మేఘాలు

● ఎంతకాలమీ సంఘర్షణ?ఎంత కాలమీ అశాంతి? ● అహం, ఆధిపత్య భావజాలం తో పుట్టుకొస్తున్న యుద్ధాలు ● కుప్పకూలుతున్న ప్రజలు కట్టుకున్న ఆశా సౌధాలు ● నేలంతా యుద్ధాల వలన కలిగే విలయాలకుసాక్షీభూతం ● చిన్న చిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థితులు

సుంకవల్లి సత్తిరాజు.
9704903463

ఎంతకాలమీ సంఘర్షణ?ఎంత కాలమీ అశాంతి? అలజడులతో అశాంతిని సృష్టించి, సాధించే దేమిటి? యుద్ధాల వలన ఒరిగే దేమిటి? ఇప్పటి వరకు జరిగిన యుద్ధాలు నేర్పిన గుణపాఠం ఏమిటి? ప్రజలు ఆమోదించని యుద్ధాలను పాలకులు ప్రజల నెత్తిన రుద్దుతున్నారెందుకు? అహం వలన, ఆధిపత్య భావజాలం వలన పుట్టుకొస్తున్న యుద్ధాలు ప్రజల ప్రాణాలను హరిస్తున్నాయి. ప్రజలు కట్టుకున్న ఆశా సౌధాలు కుప్పకూలుతున్నాయి. అయినా కొన్ని దేశాలకు యుద్ధాల జాడ్యం పట్టుకున్నది. ప్రజలతో సంబంధం లేకుండా,ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేసి, కేవలం అహంకార మదంతో, చెలరేగి పోయి, పీనుగుల గుట్టల్లో, కుప్పకూలిన ఆకాశ హర్మ్యాల శిధిలాల్లో,ఆకలి కేకల్లో, రుధిర ధారల్లో విజయాన్ని ఆస్వాదించడం ఒక తీవ్రమైన మానసిక ఉన్మాదం.యుద్ధకాంక్ష ఒక ఉన్మాదం వంటిది.

యుద్ధాల వలన వినాశనమే తప్ప ప్రపంచానికి ఒరిగేదేమీ లేదు. గతించిన చరిత్ర గాయాల నుండి గుణపాఠాలు నేర్వకుండా వివిధ దేశాలు అహంకారంతో యుద్ధమేఘాలను సృష్టించి ప్రజలను భయోత్పాతానికి గురిచేయడం క్షంతవ్యం కాదు. చిరు చినుకులే పెనువానగా మారి, మహాప్రళయానికి దారితీసినట్టు వివిధ దేశాల మధ్య నెలకొన్న చిన్న చిన్న తగాదాలు యుద్ధానికి దారితీసే పరిస్థితులు ఏర్పడడం ఆందోళనకరం. గతమంతా రుధిరంతో తడిసిన నేలంతా యుద్ధాల వలన కలిగే విలయాలకు సాక్షీభూతం. అయినప్పటికీ యుద్ధం వైపే మానవ పయనం మరుభూమికి మరో దారి. ఇజ్రాయిల్– పాలస్తీనా మధ్య కొనసాగుతున్న సంఘర్షణ, హమాస్ దాడికి ప్రతీకారంగా ఇజ్రాయిల్ గాజాను ముట్టడించడం, అనేక మంది ప్రజలు మరణించడం జరిగింది. ఇప్పటికీ గాజా లో రావణ కాష్ఠం చల్లారలేదు. అలాగే ఇజ్రాయిల్ ఇరాన్ ల మధ్య కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు ప్రపంచాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేస్తున్నయి. ఇరాన్ కు ఇజ్రాయిల్ కు పచ్చగడ్డి వేస్తే భగ్గు మనే పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో అమెరికా ఇజ్రాయిల్ కొమ్ము కాస్తున్నది.

భారత దేశం ,ఇజ్రాయిల్ మధ్య సుహృద్భావ వాతావరణం ఉంది. ఇజ్రాయిల్ భారత దేశం మధ్య ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలు ఏర్పడ్డాయి. ఇజ్రాయిల్ పై హమాస్ దాడిని భారత్ ఖండించింది. పాలస్తీనా విషయంలో భారత్ గత ప్రభుత్వ విధానాలను త్రోసి పుచ్చి ఇజ్రాయిల్ కు మద్దతుగా నిలిచిన నేపథ్యంలో ఇరాన్ విషయంలో భారత్ ను కట్టడి చేయాలను కోవడం సముచితం కాదు. ఇజ్రాయిల్– ఇరాన్ లు తమ మధ్య గల విభేధాలను పరిష్కరించుకోవాలి. అవసరమైతే అమెరికా మధ్య వర్తిత్వం నిర్వహించుకోవచ్చు. అంతే కాని సంబంధం లేని సమస్యలను భారత్ కు ముడి పెట్టి, ఇండో– ఇరాన్ సంబంధాలను దెబ్బతీయడానికి ప్రయత్నం చేయడం అమెరికా దురహంకారానికి పరాకాష్ఠ. భారత్ కు అత్యంత ప్రధానమైన చాబహార్ పోర్టు విషయంలో అమెరికా కొర్రీలు పెడుతున్నది. ఒక వైపు చైనా, పాకిస్తాన్ దేశాలు భారత్ ను అన్ని రకాలుగా దెబ్బతీయడానికి ప్రయత్నిస్తుంటే, భారత్ ప్రయోజనాలకు భంగం వాటిల్లే విధంగా ఇరాన్ తో గల భారత మైత్రిని త్రుంచడానికి అమెరికా కుటిల యత్నాలు చేయడం క్షంతవ్యం కాదు. తమకు నచ్చిన దేశాలను నెత్తి మీద పెట్టుకోవడం, తమ మాట వినని దేశాలను నాశనం చేయడం అమెరికా నైజం. పెద్దన్నగా పిలవబడుతూ బుద్ధి లేని పనులు చేస్తూ, ప్రపంచాన్ని నిరంతరం అశాంతిలో ముంచెత్తడం అమెరికా నైజం. ప్రపంచ దేశాల మధ్య చిచ్చు పెట్టడం అమెరికాకు కొత్తేమీ కాదు. రష్యా– ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధం అమెరికా కారణం గానే సుదీర్ఘ కాలం కొనసాగుతున్నది. ఆయుధ, ఆర్థిక సహాయంతో రష్యా పైకి ఉక్రెయిన్ ను అమెరికా ఎగదోయడం వలనే ఈ యుద్ధం ముగియడం లేదు. గతంలో ఇరాన్, ఇరాక్ దేశాలకు వివిధ రకాలుగా సహాయం చేసి, చివరకు ఇరాక్ కువైట్ ను ఆక్రమించడంతో ఐక్యరాజ్య సమితిని అడ్డం పెట్టుకుని, ఇరాక్ ను సర్వనాశనం చేసిన చరిత్ర అమెరికాదే. అప్పట్లో సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడానికి గోర్బచేవ్ సంస్కరణలు కొంత కారణమైతే, గోర్బచేవ్ ను నోబెల్ శాంతి బహుమతి ద్వారా శాంతి కాముకునిగా మార్చి, సోవియట్ యూనియన్ విచ్ఛిన్నానికి అమెరికా ఎన్నో కుటిల ప్రయత్నాలు చేసింది. సోవియట్ యూనియన్ చిన్న చిన్న స్వతంత్ర దేశాలుగా విడిపోయినా రష్యా ఈనాటికీ ఆయుధ సంపత్తిలో అమెరికాను ఢీకొట్టే స్థాయిలో ఉండడం, ఉక్రెయిన్ అనేక సహజ వనరులతో ఆర్థికంగా బలంగా ఉండడంతో ఉక్రెయిన్ పై రష్యా శతృత్వాన్ని అదనుగా తీసుకుని, ఉక్రెయిన్ ను నాటో కూటమిలో చేర్చి, రష్యా కు కోపాన్ని రగిలించింది. ఉక్రెయిన్– రష్యా ల మధ్య రగిలిన రుధిర జ్వాలల్లో చలికాచుకుంటున్న అమెరికా విషయంలో ప్రపంచ దేశాలు నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నాయి. ఆఫ్ఘన్ విషయంలో అమెరికా ఆపద్బాంధవుని పాత్ర పోషించి, తాలిబాన్ల నుండి ఆఫ్ఘన్ ప్రజలను కాపాడుతున్నామన్న భ్రమ కల్పించి, ఆఫ్ఘన్ ప్రజలను అభివృద్ధి పనులతో మెప్పించి, రక్షణ స్థావరాలు ఏర్పరచి, విద్య,వైద్య సౌకర్యాలను కల్పించి, ఆఫ్ఘన్ లో ఆర్థిక వనరులను దోపిడి చేసి, చివరకు ఆఫ్ఘనిస్తాన్ ను తిరిగి తాలిబాన్ల చేతికి అప్పగించి,పలాయనం చిత్తగించిన అమెరికాను నమ్మడం శ్రేయస్కరం కాదు. ప్రపంచంలో కమ్యూనిజం అంతం కావడానికి అమెరికా కారణం కాదా? కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోయడంలో అమెరికా తీవ్ర కృషి చేసిన మాట సత్యం దూరం కాదు.

ఇక చైనా కూడా పాక్ కు వత్తాసు పలుకుతూ, భారత్ ను అస్థిరతకు గురిచేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నది.ప్రస్తుతం భారత్ పట్ల చైనా ప్రదర్శిస్తున్న మొండి వైఖరి ఆక్షేపణీయం.ఇరుదేశాల నడుమ యుద్ధం గనుక సంభవిస్తే కలగబోయే విపత్కర పరిణామాలు కేవలం ఇరుదేశాలకే కాదు యావత్ప్రపంచ మానవాళి మనుగడకే శరాఘాతం.1956 నుంచి భారత్, చైనాల మధ్య సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి. టిబెట్ లో సంక్షోభ పరిస్థితులు, చైనా చర్యల పట్ల భారత్ ఆందోళనకు గురికావడం, భారతదేశం దలైలామాకు ఆశ్రయమివ్వడం వంటి చర్యల వలన చైనా ఆగ్రహించడం లోకవిదితమే.1962 లో చైనా భారత్ పై యుద్ధానికి దిగడం వంటి చర్యల ద్వారా భారత్ చైనా సంబంధాలు దెబ్బతిన్నాయి. "హిందీ– చీనీ" భాయ్ భాయ్ "బైబై" వరకు వచ్చింది.టిబెట్ పై దాడిచేసి తమ ఆధీనంలో కి తెచ్చుకున్న చైనా అంతటితో ఆగలేదు.భారత్ భూభాగంలో కూడా చైనా ఆక్రమణలు మొదలెట్టింది.ప్రపంచమంతా భారత సరిహద్దును అంగీకరించిందని నమ్మిన భారత్ కు చైనా అతిక్రమణలు బాధించాయి.

"కర్ర ఉన్న వాడిదే బర్రె" అనే సంగతిని భారత్ మరచిపోవడం,చైనాను గుడ్డిగా నమ్మడం వలన భారత్ భారీ గా నష్టపోయింది. ప్రజాస్వామ్య బద్ధంగా,నైతిక సూత్రాలతో,శాంతి వచనాలతో మనుగడ సాగించే భారత్ కు, నియంతృత్వ పోకడలతో రెచ్చిపోయే చైనాకు మధ్య సారూప్యతను ఊహించుకోవడం హాస్యాస్పదం బలవంతంగా ఇతర ప్రాంతాలను ఆక్రమించుకున్న చైనాకు, రాజులను అంతం చేయకుండా రాజ్యాలను అంతం చేసిన భారత్ శాంతి యుత విధానాలకు హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది.భారత్,చైనా ల మధ్య కుదిరిన పంచశీల ఒప్పందానికి ఏడు పదుల వయసు దాటింది. చైనాతో సత్సంబంధాలు మాత్రం నెలకొనలేదు.భారత్–చైనా ల మధ్య సరిహద్దు రేఖ "వాస్తవాధీన రేఖ" (ఎల్.ఎ.సి)ను చైనా గౌరవించదు.చైనా కన్ను సియాచిన్ గ్లేసియర్ పై ఉంది.

లధఖ్ లో కవ్వింపు చర్యలు అడపాదడపా కొనసాగుతూనే ఉంటున్నాయి. ఇక మిగిలిన విషయాని కొస్తే డోక్లాంలో చైనా రహదారి నిర్మించడం,భారత్ భూటాన్ కు మద్దతు నీయడం వంటి పరిణామాలు భారత్–చైనా ల మధ్య వైరానికి అగ్నికి ఆజ్యం పోసిన చందంగా తయారైనాయి.భారత ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తూ, చికెన్ నెక్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి చైనా ప్రయత్నిస్తున్నదనే ఆరోపణ అక్షరసత్యం. డోక్లాం చుట్టూ టిబెట్ యొక్క చుంబి లోయ, భూటాన్ యొక్క హా లోయ మరియు భారత్ కు చెందిన సిక్కిం ఉన్నాయి.తన దేశ భూభాగాన్ని కాపాడుకోవడమే భారత్ లక్ష్యం. భూటాన్,చైనా మధ్య వివాదాస్పద ప్రాంతం గా మారిన డోక్లాం వద్ద చైనా రహదారి నిర్మాణం పట్ల భారత్ అభ్యంతరం చెబుతూ భూటాన్ ను సమర్థించడం చైనాకు కంటగింపుగా మారింది.ఇండియా,భూటాన్ చైనా ల మధ్య ట్రైజంక్షన్ డోక్లాం.సిలిగురి కారిడార ను "చికెన్ నెక్" అంటారు.డోక్లాం వ్యూహాత్మకంగా సిలిగురి కారిదార్కు సమీపంలో ఉంది.ఇది



భారతదేశాన్ని ఈశాన్య ప్రాంతంతో కలుపుతుంది." భారత దేశం లోని ఈశాన్య రాష్ట్రాలను మిగిలిన దేశంతో కలిపే "చికెన్ నెక్" పై చైనా ఆధిపత్యం భారత దేశ సమగ్రతకు భంగకరం. అందువలనే భారత్ చైనా పట్ల కఠిన వైఖరి అవలంభిస్తున్నది.ఈశాన్య రాష్ట్రాలను కబళించాలనే ఆలోచన చైనాలో కలగడం ఆందోళన కలిగించే విషయం. అరుణాచల్ ప్రదేశ్ పై "డ్రాగన్" కన్ను పడింది.చైనా– మ్యాన్మార్, ఇండియా చైనాల మధ్య సంబంధాలు క్షీణించాయి.భారతదేశానికి– ఇతర దేశాలకు విదేశాంగ విధానాల్లో చాలా వ్యత్యాసముంది. అంతర్జాతీయ ఒప్పందాలకు కట్టుబడి ఉండడం కూడా భారత్ కు ప్రపంచంలో విశ్వసనీయత సంపాదించి పెట్టింది.అదే సందర్భంలో భారత దేశ శాంతి వచనాలు పరాయి పాలకులు అసమర్థతగా భావించారు.

అయితే క్రమేపీ భారత దేశం కూడా ఈ వాస్తవాన్ని గ్రహించి, దూకుడుగా ముందుకు సాగడం హర్షదాయకం. చైనా పై దలైలామా పోరాటం చేయడం, విఫలం కావడం శరణార్థిగా దలైలామా భారత్ కు రావడం చైనాకు నచ్చ లేదు.

టిబెట్ తో పాటు అరుణాచల ప్రదేశ్ కూడా తమదే నంటూ చైనా ఆరోపించడాన్ని భారత్ ఎప్పటికప్పుడు త్రిప్పికొడుతూనే ఉంది. ఒకప్పుడు టిబెట్ స్వతంత్ర రాజ్యం. తర్వాత చైనా ఆధ్వర్యంలో ని స్వయం ప్రతిపత్తిగల ప్రాంతంగా మారింది.ఆఫ్ఘన్ లోని తాలిబన్ మాదిరిగా చైనా కూడా బౌద్ధారామాలను ధ్వంసం చేసింది. భారత దేశానికి ప్రతికూల పరిస్థితుల్లో కూడా ఇతర దేశాల వల్ల పీడించబడ్డ వారికి ఆశ్రయం కల్పించిన నేపథ్యం ఉంది. దలైలామాకు ఆశ్రయం కల్పించడం కూడా ఇందులో భాగమే. బంగ్లాదేశ్ విమోచనలో కీలక భూమిక పోషించడంలోను, టిబెట్ ఆధ్యాత్మిక గురువు దలైలామాకు ఆశ్రయం కల్పించడంలోను,అప్పటి పాలస్తీనా నాయకుడు దివంగత యాసర్ అరాఫత్ కు మద్దతు నివ్వడం లోను, ఎల్.టి.టి.ఇ దాడుల నుండి శ్రీలంకను కాపాడంలోను భారత దేశం పోషించిన పాత్ర శ్లాఘనీయం. మన దేశ ప్రయోజనాలను సైతం ప్రక్కనబెట్టి, బలహీన దేశాల పట్ల భారతదేశం చూపించిన ఔదార్యం చరిత్రకు అందని త్యాగాల సమాహారం.

భారతదేశం అణ్వస్త్ర దేశమైనప్పటికీ, మొదటగా తాను ఏదేశం పైనా అణ్వస్త్రాలను ప్రయోగించబోనని భారత్ స్వీయ నియంత్రణ విధించుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సాహిస్తూ అడుగడుగునా భారత్ భద్రతకు ముప్పుగా మారిన పాకిస్తాన్ తో ఎన్నో శాంతి ఒప్పందాలు కుదుర్చుకుంది.

పాక్ పాలకులు అన్ని ఒప్పందాలను కాలరాస్తూ భారత్ ను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. పంజాబ్, కాశ్మీర్ లలో పాక్ దురాగతాలను చరిత్ర మరవదు. కాశ్మీర్ యువతను రెచ్చగొట్టి, భారత్ పై విద్వేషాలను రెచ్చగొట్టడం,జిహాద్ పేరుతో ఉగ్రవాదులను తయారు చేసి, ప్రజల ధన,మాన,ప్రాణాలతో చెలగాటమాడిన పాక్ కు భారత ప్రభుత్వం ఇటీవలి కాలంలో సరైన గుణపాఠాలే నేర్పింది.ఉగ్రవాదుల కారణంగా జమ్మూకాశ్మీర్ ఇప్పటికే అభివృద్ధికి దూరంగా ఆవలికి నెట్టబడింది. భారత దేశ సమగ్రతకు ముప్పుగా మారిన పొరుగు దేశాలను నిలువరించడానికి చైనా వ్యూహాలను నిరోధించడానికి ఆస్ట్రేలియా,జపాన్ ,యూఎస్ లతో కలిసి పని చేయాలని భారత్ నిర్ణయించడం సముచితం."క్వాడ్" కూటమి చైనా పాలిట శరాఘాతం.గతంలో జరిగిన ప్రపంచ సంగ్రామాల దుష్ఫలితాలను,ప్రస్తుతం జరుగుతున్న రష్యా, ఉక్రెయిన్ల యుద్ధ పరిణామాలను గుణపాఠం గా తీసుకుని అమెరికా, రష్యా,ఇరాన్, ఇజ్రాయిల్, ఉత్తర కొరియా వంటి దేశాలు తాము అనుసరిస్తున్న విధానాలను మార్చుకుని, శాంతియుత వాతావరణం కోసం కృషిచేస్తే, యుద్ధ భయం తొలగి పోయి, ప్రపంచ శాంతి సాధ్య పడుతుంది.

బరువు చూడాలన్నా, ఎత్తు కొలవాలన్నా, బిల్లు కట్టాలన్నా, డబ్బు లెక్కించాలన్నా, కరోనా పరీక్ష చేయించాలన్నా, కూరగాయలు కొనాలన్నా, నూనె తీసుకోవాలన్నా, బిపి/పల్స్/ఉష్ణోగ్రత /మధుమేహ వివరాలు తెలుసుకోవాల న్నా, ఫలసాయం అమ్మాలన్నా, కిరాణ సరుకులు/ చెప్పులు/బట్టలు కొనాలన్నా, పెట్రోల్ నింపుకోవాలన్నా, గ్యాస్ కొనాలన్నా, ఒకటేమిటి ఏ కార్యం చేసినా, ఏది కొన్నా, ఏది అమ్మినా కొలతలు లేకుండా ఏ పని చేయడం సాధ్యపడదు. ఇలాంటి కొలతల ప్రాధాన్యతను గుర్తించిన 17 దేశాల అంతర్జాతీయ సమాజం 20 మే 1875న 'మీటర్ సదస్సు'ను నిర్వహించడం జరిగింది. ఘన, ద్రవ, వాయు పరిమాణాలను నిర్ణయించడానికి కొలతలు వినియోగించబడుతాయి. వైజ్ఞానిక సాంఫీక శాస్త్ర విభాగాలన్నీ కొలతల మీదనే ఆధారపడి ఉంటాయి. పారిశ్రామిక, పరిశోధనలు, ఆర్థిక లావాదేవీలు, కాలుష్య అంచనాలు, ఔషధ డోసులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ

## కొలతల్లో మోసాలు, ఆహార కల్తీలు, నకిలీ లీలలు

వాణిజ్య, వ్యాపారాల్లో ప్రపంచ దేశాలన్నీ ఏకరూప యూనిట్లపై ఏకాభిప్రాయానికి రావాలని ఈ సదస్సులో తీసుకున్న తీర్మాణం నేటికీ సముచితంగా, అనుసరణీయం గా ఉన్నది. ఈ సదస్సు తీర్మానానికి గుర్తుగా ప్రతి ఏటా 20 మే రోజున 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం (వరల్డ్ మెట్రాలజీ డే)' నిర్వహించుట జరుగుతోంది. ఈ ఏడాది ప్రపంచ కొలతల దినం – 2024 నినాదంగా 'నేటి సరైన తూనికలు, కొలతలతోనే సుస్థిర భవిత' అనే అంశాన్ని తీసుకోవడమ జరిగింది. ఆరోగ్య పరిరక్షణ ప్రక్రియల్లో కొలతల ప్రాధాన్యత అనంతం. కొలతలశాస్త్ర వినియోగ ంతోనే ఆరోగ్యం సిద్ధిస్తూ, సుఖజీవనానికి దారి తీస్తుంది. జీవన ప్రమాణాలు పెరగడానికి, పర్యావరణ పరిరక్షణకు కొలతలు పునాదులుగా మారాయని మరువరాదు. 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' వేదికగా మన ఆరోగ్య పరిరక్షణ, జీవన ప్రమాణాల పెరుగుదలలో కొలతల ప్రాధాన్యతలను సాధారణ జనానికి వివరించడం జరుగుతుంది. కరోనా మహమ్మారి సంక్షోభ సమయంలో కూడా వైరస్ వ్యాప్తి, నిర్ధారణ పరీక్షలు, కేసులు, రికవరీలు, పాజిటివిటీ రేటు, మరణాల రేటు లాంటి విలువైన సమాచారం కొలతలశాస్త్రంతో మాత్రమే జరిగిందని తెలుసుకోవాలి. నేటి అత్యాధునిక డిజిటల్ యుగంలో కొలతలశాస్త్రం ప్రధాన భూమికను నిర్వహిస్తోందని నమ్మాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా యస్ఐ యూనిట్లు ఏకరూప ప్రమాణాలుగా పొడవును మీటర్లు, కాలాన్ని సెకన్లు, ద్రవ్యరాశిని కిలోగ్రాముల్లు, ఉష్ణోగ్రతను డిగ్రీ కెల్విన్లు, పదార్థ పరిమాణాన్ని మోల్లు, ఎలక్ట్రిక్ కరెంట్ను ఆంపియర్లు, ల్యుమినస్ ఇంటెన్సిటీని కాండెలా యూనిట్లలో సూచించడం జరుగుతున్నది. భారతదేశంలో చేసిన 'లీగల్ మెట్రాలజీ ఆక్ట్, 2009' చట్టం ప్రకారం అమ్మకాలు, కొనుగోలు సందర్భాలలో తూనికలు, కొలతల ప్రాధాన్యత చాలా ఉంటుంది. కొలతల్లో మోసాలు, నకిలీ వస్తువులు, ఆహార కల్తీలు లాంటి వినియోగదారులకు జరిగే అన్యాయాలను నియంత్రించడానికి లీగల్ మెట్రాలజీ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. వాతావరణంలో ప్రతికూల మార్పులు, కరువుకాటకాలు, అకాలవర్షాలు, వడగాలుల విపరీతాలు, ఆహార కొరత, ఆహార వ్యర్థాలు, పోషకాహార అభద్రత లాంటి సమస్యలు నేడు ప్రపంచ మానవాళి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నిరుపేద నుంచి కుబేరుల వరకు అందరి జీవితాల్లో తూనికలు, కొలతల ప్రాధాన్యం ఉంటుందని గమనించి మార్కెట్ మోసాలను గుర్తిస్తూ, సరైన మార్గంలో అరికడుతూ, మోసాలు/కల్తీలు/నకిలీ వస్తువుల మాయాజాలాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అగత్యం ఏర్పడింది. ఈ విషయంలో ఏమరుపాటు ప్రజారోగ్యం, ఆర్థిక స్థితులపై తీవ్ర ప్రభావాన్ని చూపనుందని గమనించాలి. నిత్య జీవితంలో ఏ వస్తువులు కొన్నా, అమ్మినా సరైన కొలతలు ఉండేలా కొనుగోలుదారులు, అమ్మకం దారులు జాగ్రత్త పడాలి. కొలతల్లో మోసాలను అరికడుతూ, ఆనందమయ జీవితాలకు కొలతలను పుణాదులుగా చేసుకుందాం. సరైన కొలతలకు విలువ ఇద్దాం, 810 కోట్ల ప్రపంచ జనుల ప్రాణాలు కాపాడుతుందాం.

# బెట్టింగ్ రాయుళ్లకు కలిసొచ్చైనంట

● వచ్చే సీట్లపై లెక్కలు వేసుకుంటున్న అగ్రనాయకులు ● ఎన్డీయే కూటమికి ఎడ్జ్ ఉంటుందని అంచనాలో బెట్టింగ్ ● వైసీపీకి 80 నుంచి 90 సీట్లు వస్తాయని మరి కొందరు బెట్టింగ్ ● జిల్లాల వారీగా బెట్టింగ్లు కాస్తున్నట్లు గుసగుసలు ● రూపాయికి ఐదు రూపాయిల రేషియో నడుస్తున్నట్లు చర్చ



టి.వి. రమణమూర్తి
9441567516

రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఫలితం తేలాల్సివుంది. గెలుపుపై ఎవరి అంచనాలు వారివి. పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ పార్టీల అగ్రనాయకులు తమకు వచ్చే సీట్లపై లెక్కలు వేసుకున్నారు. పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలమని వైసీపీ అంచనా వేస్తుంటే, వేరొక వైపు ఎన్డీయే కూటమి తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగిందని లెక్కలు వేస్తోంది. పార్టీల అంచనాలు ఇలా ఉంటే.. బెట్టింగ్ రాయుళ్ళ అంచనాలు మరో విధంగా ఉన్నట్లు తెలుస్తోంది. పోలింగ్ రోజున వైసీపీ, ఎన్డీయే కూటమి మధ్య పోటాపోటీ ఉంటుందని, అయినప్పటికీ ఎన్డీయే కూటమికి ఎడ్జ్ ఉంటుందని అంచనా వేసిన బెట్టింగ్ రాయుళ్ళు.. ప్రస్తుతం ఎన్డీయే కూటమి మెజార్టీ మార్క్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమికి కనీసం వంద సీట్లు దాటే అవకాశం ఉందని కొందరు బెట్టింగ్లు కాస్తుండగా.. వైసీపీకి 80 నుంచి 90 సీట్లు వస్తాయని మరి కొందరు బెట్టింగ్లు కడుతున్నారట.. మరికొందరు వైసీపీకి 60 సీట్లు దాటవని, ఎవరైనా 60 దాటి వస్తాయని బెట్టింగ్ కడితే రూపాయికి రెండు రూపాయిలు ఇస్తామని ఆఫర్ ఇస్తున్నారట. బెట్టింగ్ రాయుళ్ళ ఆఫర్లతో కొంతమంది వైసీపీ నాయకులు సైతం టెన్షన్ పడుతున్నట్లు వినికిడి. పోలింగ్కు ముందే చాలామంది వైసీపీ మద్దతుదారులు జగన్ రెండోసారి సీఎం అవుతారంటూ బెట్టింగ్లు కట్టారట. ప్రస్తుతం పోలింగ్ సరళి చూసిన తర్వాత వైసీపీపై బెట్టింగ్ కట్టినవాళ్లంతా.. తమ డబ్బులు పోకుండా ఉండేందుకు ఇప్పుడు ఎన్డీయే కూటమిపై బెట్టింగ్లు కడుతున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ సరళి చూసిన తర్వాత.. పూర్తి పోలింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం విడుదల చేసిన తర్వాత.. ఏపీలో ఎన్డీయే కూటమికి వంద సీట్లు దాటతాయంటూ ఎక్కువమంది బెట్టింగ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో జిల్లాల వారీగా బెట్టింగ్లు కాస్తున్నట్లు బాహటంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ జిల్లాలో ఏ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందనేదానిపై బెట్టింగ్లు జరుగుతుండగా, నియోజకవర్గాలవారీ ఎవరు గెలుస్తారనేదానికంటే మెజార్టీలపై బెట్టింగ్లు నడుస్తున్నాయి. 5 నుంచి 10 వేల మెజార్టీ అయితే చెరి సమానం, 10 వేల నుంచి 20 వేల మెజార్టీ అయితే రూపాయికి రూపాయిన్నర, 20 వేల నుంచి 30 వేల మెజార్టీపై రూపాయికి రెండు రూపాయిలు, 30 నుంచి 40 వేల మెజార్టీపై రూపాయికి 3 రూపాయిలు, 50 వేల మెజార్టీ దాటిందని కాస్తే రూపాయికి ఐదు రూపాయిల రేషియో నడుస్తున్నట్లు చర్చ జరుగుతోంది. టఫ్ ఫైట్ ఉందనుకున్న నియోజకవర్గాల్లో ఈ రేషియో ఉండగా.. ఈజీగా భారీ మెజార్టీతో గెలుస్తారని అంచనా ఉన్న నియోజకవర్గాల్లో కనీస మెజార్టీ 30వేల నుంచి బెట్టింగ్లు కడుతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో ఎన్డీయే కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని, విజయనగరం జిల్లాలో వైసీపీకి ఎక్కువ సీట్లు వస్తాయంటూ బెట్టింగ్ రాయుళ్ళు అంచనా వేస్తున్నారట. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోనూ ఎన్డీయే కూటమికి మెజార్టీ సీట్లు వస్తాయని బెట్టింగ్ కాస్తుంటే.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కనీసం ఆరు సీట్లు వైసీపీకి వస్తాయంటూ బెట్టింగ్లు కడుతున్నారట. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ ఎన్డీయే కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని బెట్టింగ్ రాయుళ్ళు అంచనా వేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో వైసీపీకి ఎక్కువ సీట్లు వస్తాయని బెట్టింగ్లు కడుతున్నట్లు వినికిడి. రాయలసీమ జిల్లాల్లో టీడీపీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఎవరైనా బెట్టింగ్ వేస్తే రూపాయికి 20 రూపాయిల రేషియో ఇస్తున్నారట. టీడీపీ సగానికి పైగా గెలుస్తుందని వేస్తే రూపాయికి మూడు రూపాయిల రేషియో ఇస్తున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాపై పోటాపోటీగా బెట్టింగ్లు వేస్తున్నారట. ఎన్డీయే కూటమికిరాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల సమరం ముగిసింది. ఫలితం తేలాల్సివుంది. గెలుపుపై ఎవరి అంచనాలు వారివి. పోలింగ్ ముగిసిన వెంటనే వివిధ పార్టీల అగ్రనాయకులు తమకు వచ్చే సీట్లపై లెక్కలు వేసుకున్నారు. పెరిగిన పోలింగ్ శాతం తమకు అనుకూలమని వైసీపీ అంచనా వేస్తుంటే, వేరొక వైపు ఎన్డీయే కూటమి తమకు అనుకూలంగా ఓటింగ్ జరిగిందని లెక్కలు వేస్తోంది. పార్టీల అంచనాలు ఇలా ఉంటే.. బెట్టింగ్ రాయుళ్ళ అంచనాలు మరో విధంగా ఉన్నట్లు తెలుస్తోంది.

పోలింగ్ రోజున వైసీపీ, ఎన్డీయే కూటమి మధ్య పోటాపోటీ ఉంటుందని, అయినప్పటికీ ఎన్డీయే కూటమికి ఎడ్జ్ ఉంటుందని అంచనా వేసిన బెట్టింగ్ రాయుళ్ళు.. ప్రస్తుతం ఎన్డీయే కూటమి మెజార్టీ మార్క్ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్డీయే కూటమికి కనీసం వంద సీట్లు దాటే అవకాశం ఉందని కొందరు బెట్టింగ్లు కాస్తుండగా.. వైసీపీకి 80 నుంచి 90 సీట్లు వస్తాయని మరి కొందరు బెట్టింగ్లు కడుతున్నారట.. మరికొందరు వైసీపీకి 60 సీట్లు దాటవని, ఎవరైనా 60 దాటి వస్తాయని బెట్టింగ్ కడితే రూపాయికి రెండు రూపాయిలు ఇస్తామని ఆఫర్ ఇస్తున్నారట. బెట్టింగ్ రాయుళ్ళ ఆఫర్లతో కొంతమంది వైసీపీ నాయకులు సైతం టెన్షన్ పడుతున్నట్లు వినికిడి. పోలింగ్కు ముందే చాలామంది వైసీపీ మద్దతుదారులు జగన్ రెండోసారి సీఎం అవుతారంటూ బెట్టింగ్లు కట్టారట. ప్రస్తుతం పోలింగ్ సరళి చూసిన తర్వాత వైసీపీపై బెట్టింగ్ కట్టినవాళ్లంతా.. తమ డబ్బులు పోకుండా ఉండేందుకు ఇప్పుడు ఎన్డీయే కూటమిపై బెట్టింగ్లు కడుతున్నట్లు తెలుస్తోంది. పోలింగ్ సరళి చూసిన తర్వాత.. పూర్తి పోలింగ్ శాతాన్ని ఎన్నికల సంఘం విడుదల చేసిన తర్వాత.. ఏపీలో ఎన్డీయే కూటమికి వంద సీట్లు దాటతాయంటూ ఎక్కువమంది బెట్టింగ్ వేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో జిల్లాల వారీగా బెట్టింగ్లు కాస్తున్నట్లు బాహటంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ జిల్లాలో ఏ పార్టీ ఎక్కువ సీట్లు గెలుస్తుందనేదానిపై బెట్టింగ్లు జరుగుతుండగా, నియోజకవర్గాలవారీ ఎవరు గెలుస్తారనేదానికంటే మెజార్టీలపై బెట్టింగ్లు నడుస్తున్నాయి. 5 నుంచి 10 వేల మెజార్టీ అయితే చెరి సమానం, 10 వేల నుంచి 20 వేల మెజార్టీ అయితే రూపాయికి రూపాయిన్నర, 20 వేల నుంచి 30 వేల మెజార్టీపై రూపాయికి రెండు రూపాయిలు, 30 నుంచి 40 వేల మెజార్టీపై రూపాయికి 3 రూపాయిలు, 50 వేల మెజార్టీ దాటిందని కాస్తే రూపాయికి ఐదు రూపాయిల రేషియో నడుస్తున్నట్లు చర్చ జరుగుతోంది. టఫ్ ఫైట్ ఉందనుకున్న నియోజకవర్గాల్లో ఈ రేషియో ఉండగా.. ఈజీగా భారీ మెజార్టీతో గెలుస్తారని అంచనా ఉన్న నియోజకవర్గాల్లో కనీస మెజార్టీ 30వేల నుంచి బెట్టింగ్లు కడుతున్నట్లు తెలుస్తోంది. శ్రీకాకుళం, విశాఖ జిల్లాల్లో ఎన్డీయే కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని, విజయనగరం జిల్లాలో వైసీపీకి ఎక్కువ సీట్లు వస్తాయంటూ బెట్టింగ్ రాయుళ్ళు అంచనా వేస్తున్నారట. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లోనూ ఎన్డీయే కూటమికి మెజార్టీ సీట్లు వస్తాయని బెట్టింగ్ కాస్తుంటే.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కనీసం ఆరు సీట్లు వైసీపీకి వస్తాయంటూ బెట్టింగ్లు కడుతున్నారట.

కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోనూ ఎన్డీయే కూటమికి ఎక్కువ సీట్లు వస్తాయని బెట్టింగ్ రాయుళ్ళు అంచనా వేస్తున్నారు. రాయలసీమ జిల్లాల్లో వైసీపీకి ఎక్కువ సీట్లు వస్తాయని బెట్టింగ్లు కడుతున్నట్లు వినికిడి. రాయలసీమ జిల్లాల్లో టీడీపీ ఎక్కువ సీట్లు గెలుస్తుందని ఎవరైనా బెట్టింగ్ వేస్తే రూపాయికి 20 రూపాయిల రేషియో ఇస్తున్నారట. టీడీపీ సగానికి పైగా గెలుస్తుందని వేస్తే రూపాయికి మూడు రూపాయిల రేషియో ఇస్తున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు జిల్లాపై పోటాపోటీగా బెట్టింగ్లు వేస్తున్నారట. ఎన్డీయే కూటమికి, వైసీపీకి సమానంగా వస్తాయని ఎక్కువ మంది బెట్టింగ్లు కడుతున్నట్లు తెలుస్తోంది. నెల్లూరు ఎంపీతో పాటు.. కోవూరు, నెల్లూరు రూరల్, నెల్లూరు సిటీ నియోజకవర్గాలపై వందల కోట్ల రూపాయిల బెట్టింగ్లు ఇప్పటికే కట్టారని ప్రచారం జరుగుతోంది. బెట్టింగ్ రాయుళ్ళ అంచనా ప్రకారం ఏపీలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు కూటమిలో ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయనే దానిపైనా జోరుగా బెట్టంగ్లు కడుతున్నారట. జనసేనకు 21 స్థానాల్లో కనీసం 11 సీట్లు వస్తాయని.. ఈ సంఖ్య 15 వరకు వెళ్లినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని బెట్టింగ్ రాయుళ్ళు అంచనా వేసినట్లు తెలుస్తోంది. రాయలసీమ జిల్లాల్లో మాత్రమే జనసేన ఓడిపోతుందని, విశాఖ, తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల్లోని అన్ని స్థానాల్లో దాదాపు విజయం సాధిస్తుందని బెట్టింగ్ రాయుళ్ళు చర్చించుకుంటున్నారు. బెట్టింగ్ రాయుళ్ళ అంచనాలు ఇలా ఉంటే.. అసలు ఫలితం మాత్రం జూన్4న వెల్లడికానుంది. అంతవరకు వేచిచూడక తప్పదు.

# బీజేపీని గెలుపు ఎవరించేనా?

మూడోసారి తిరిగి అధికారంలోకి వస్తామని బీజేపీ నేతలు గట్టి ఆత్మ విశ్వాసంతో చెబ ఁతున్నారు. ప్రధాని మోదీజీ పార్లమెంట్ లోనే ఎన్ డీఏకు 400 సీట్లు.బీజేపీకి స్వంతంగా 370 సీట్లు వస్తాయని చేసిన ప్రకటన బీజేపీ శ్రేణుల్లో నవ జవసత్వాలను ప్రోదిచేసింది. అయితే,బీజేపీ బలమంతా మోదీజీ శక్తి,యుక్తులపైనే ఆధారపడి ఉంది. ద్వితీయ శ్రేణి నాయకత్వాన్ని బీజేపీ ఇంత వరకు సమకూర్చుకో లేదు. మోదీజీ ఒన్ మ్యాన్ ఆర్మీగా అవతరించారు.బీజేపీ పార్టీ గత పదేళ్ళలో చేసిన పాలనా విజయాలను చెప్పుకోకుండా మోదీ చరిష్మా పై ఆధారపడింది.ఆయన ధీరోదాత్తుడిగా ఎన్నికల రణంరంగంలోకి ప్రవిశించారు.ఆయన ఉపన్యాస వాగ్ధాటి, సమయాను కూల భారీ వాగ్దానాల ప్రకటనలను ప్రజలు నమ్మారు.అందుకే గత రెండుసార్వత్రిక ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాలను బీజేపీకి అందించారు.గత దశబ్దకాలం మోదీజీ పాలనకు ఎదురు లేకుండా సజావుగా సాగింది. కానీ , 2024 మూడో సారి సార్వ త్రిక ఎన్నికల పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తే,ఎన్నికల వాతావరణంలో కొంత తేడా కనిపిస్తుంది.రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నట్లు గతంలో కంటే ఈ సారి బీజేపీ గడ్డు పరిస్థలను ఎదుర్కోంటుంది.తమిళనాడు,ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా, పచ్చిమ బెంగాల్ ,కేరళ, జార?ండ్,పంజాబ్,డిల్లీ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నా యి.అలాగే బీజేపీకి ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ ఏలుబడిలో కర్నాటక,తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి.అవి ఈ ఎన్నికల్లో గత పదేళ్ళలో పరిష్కారం కానీ అనేక ప్రజాసమస్యలను ఏకరువు పెడుతున్నాయి. శక్తివంచన లేకుండా విప క్షాల ఓట్లు చీలకుండా 'ఇండియా' పేరుతో కొన్ని విపక్షాలు జతకట్టాయి. కూటమిలో చేరకున్నా విపక్షాలు అవసరమైతే ఇండియా కూటమికి సహకారం అంధించటానికి సిద్ధపడుతున్నాయి.అవి ఐక్యంగా తమ సత్తా చాటటానికి సిద్ధంగా ఉన్నాయి.

ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రాల్లో బీజేపీకి నామమాత్రపు సీట్లే దక్కుతాయని ప్రీపోల్ సర్వేలు తెలుపుతున్నాయి. అలాగే ఇప్పటి వరకు జరిగిన నాలుగు విడతల్లో గతంలో కంటే ఓటింగ్ శాతం బాగా పడిపోయింది. ఇది ఒకరకంగా బీజేపీ పాలనకు ఓటర్లు తెలిపిన అసమ్మతిగా కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ అస్సాం, రాజస్తాన్, మధ్యప్రదేశ్,గుజరాత్,హిమాచల్ ప్రదేశ్,ఛత్తీస్ గఢ్ రాష్ట్రాల్లో బీజేపీకి గతంలో కంటే కొన్ని సీట్లు తగ్గవచ్చుననే విమర్శకులు అంచనా వేస్తున్నారు. ఇదివరలో ఈ రాష్ట్రాలు బీజేపీకి బలమైన పట్టు ఉన్నవే.ఇక్కడ బీజేపీ మరోసారి తన సత్తా చాటగలదని మరి కొందరు బీజేపీ అనుకూలమీడియా వాదిస్తుంది. అయితే, గతంలో 90–95 శాతం సీట్లతో,ఓటింగ్ శాతంతో తిరుగులేని ఆధిక్యం కనపరిచిన బీహార్,మహారాష్ట్ర,ఉత్తర ప్రదేశ్,కర్నాటక రాష్ట్రాల్లో గతంలో కంటే కొన్ని సీట్లు తగ్గుతాయని ప్రాథమిక ఎన్నికల సర్వే రిపోర్టులు చెబుతున్నాయి. ఇక్కడ స్థానికంగా వచ్చిన మార్పుల వల్ల అధికార,ప్రతిపక్షాలు సమ ఉజ్జీగా పోటీపడనున్నాయి.ఇప్పటి వరకు ఉత్తర ప్రదేశ్ బీజేపీకి బలమైన కోట. ఇక్కడ విపక్షాలు పుంజుకుంటే ఫలితాలు తిరగబడతాయి.ఇప్పుడు కాంగ్రెస్, సమాజవాదీ, బీఎస్పీ పార్టీలు కలిసి పొత్తుకూడాయి.ఈ రాష్ట్రంలో దళితులు, ముస్లింలు ఏకమై విపక్షాలకు ఓట్లు వేయవచ్చు. గతంలో వీరు మద్దత్తు ఈ మూడు ప్రధాన విపక్షాల మధ్య చీలిపోయాయి.మహారాష్ట్రలో గతంలో బీజేపీ ప్రభుత్వాన్ని స్థాపించినా విపక్షాలే ఎక్కువ సీట్లు సాధించాయి.ఈ సారి బీజేపీకి విజయావకాశాలు తక్కువగానే కనపడుతున్నాయి.బీహార్ లో నితీష్ కుమార్ జనతాదళ్ తో విడిపోయి ఇప్పుడు బీజేపీలోకి ఫిరాయించటంతో బీజేపీ హర్షించినా, ఆయన అవకాశవాద ఎత్తుగడలపట్ల ప్రజలలో వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అలాగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీయేతర వారికి,అత్యంత ధనవంతులకు సీట్లు కేటాయించింది. బీజేపీ టిక్కెట్లు ఆశించి ఎంతో కాలంగా నమ్మకంగా పనిచేసిన పార్టీ కేడర్ ను బీజేపీ వివిధ కారణాలతో ఏకపక్షంగా విస్మరించింది.బీజేపీ యేతర విపక్షాలను చేరతీయటం పార్టీ కేడర్ లో అసంతృప్తి,నిస్తేజం కనిపిస్తుంది.ఇవి కొంతమేరకు బీజేపీ విజయావకాశాలను దెబ్బతీయవచ్చు.

ఈ సారి కర్నాటక లింగాయత్ లు బీజేపీకి పెద్దగా ఉపకరించక పోవచ్చు. యెద్యూరప్ప బలం గతం కంటే క్షీణించింది.దేవగౌడ కుమారుడు రేవణ్ణ, మనమడు ప్రజ్వల్ రేవణ్ణ సెక్స్ స్కాం బీజేపీ విజయావకాశాలను గణనీయంగా దెబ్బతీస్తుంది.కాంగ్రెస్ సంక్షేమ పథకాల ముందు మోదీ గ్యారెంటీ హామీలు పనిచేసేలా లేవు.ఇకపోతే ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ,జనసేన,బీజేపీ కూటమి గెలిచినా,జగన్ వైఎస్సార్ సీపీ గెలిచినా ఒకటే. పార్లమెంటులో గతంలోనూ,ఇప్పుడూ బీజేపీకి అనుకూలమే.కాంగ్రెస్ గత పదేళ్ళలో ఒక్కసీటు కూడా గెలుచుకోలేదు. ఒహుశ ఈసారీ శర్మిలకు సానుభూతి ఓట్లుపడి ఒక సీటు గెలిచే అవకాశం ఉంది.

ఈ సారి యూపీలో కాంగ్రెస్,అఖిలేష్ యాదవ్ మీటింగ్ లకు జనం విపరీతంగా వస్తున్నారు.యోగి ఆధిత్యానాథ్ బలమైన హిందుత్వ నాయకుడే కానీ, ఆయన



తీసుకున్న నియంతృత్వ విధానాలు. బుల్ డ్రోజర్ సంస్కృతి, ముస్లింల వ్యతిరేకత ఈ సారి కాంగ్రెస్ కు కొన్ని ఎక్కువ సీట్లు లభించవచ్చు.తమిళనాడు పాండుచ్చరిలలో బిజ్జేపీకి పెద్దగా కలసిరాక పోవచ్చు. హిందీని అధికార భాషగా చేయబోవటం,దక్షణాది రాష్టాలకు కేంద్ర నిధులు ఇవ్వక పోవటం. దక్షణాది రాష్ట్రాల ఆదాయం బీజేపీ అనుకూల రాష్ట్రాల మధ్యే పంపిణీ జరగటం.గవర్నర్ల వ్యవస్థ బీజేపీ యేతర రాష్ట్రాలను ఇబ్బంధులకు గురిచేయటం,అధిక ధరలు,యువతలో నిరుద్యోగ సమస్య,రైతు,కార్మిక వ్యతిరేక చర్యలు, ఉపాది రహిత స్థితి ఈ సారీ మొత్తంగా బీజేపీ గత ప్రాభవానికి కొంత మేరకు గండిపడే అవకాశం ఉంది.

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్, 9849328496

## యాగంచేస్తే ముఖ్యమంత్రి పదవి రాదు

ఎన్నికలకు ముందు కెసిఆర్ కూడా రాజశ్యామల యాగం చేశాడు. ఏమయింది? రాజులకాలంలో పురోహితవర్గం రకరకాల యాగాలు రాజులచేత చేయించి బాగా సంపాదిన్చేవారు. పిల్లలుపుట్టడానికి పుత్రకామే ష్టియాగము, పౌండరీకయాగము, వర్షం కురవడానికి వరుణయాగము, రాజ్యవిస్తరణకోసం అశ్వమేధయాగము ఇలాచేయించేవారు. అయితే ఈరోజు ఒకప్రక్క ఇతరగ్రహాలలో కాపురం పెట్టెందుకు ఉరకలువేస్తున్నాం. ఇంకొకప్రక్క మరలా ముఖ్యమంత్రులు కావటానికి రాజశ్యామలయాగము, చండీయాగము చేస్తున్నాము.సైన్సు ను అవమాన పరుస్తున్నాము. తెలంగాణాలో ఆమధ్య కెసిఆర్ మరలా ముఖ్యమంత్రి కావటానికి స్వరూ పానందచేత రాజశ్యామలయాగము , చండీయాగము చెయించాడు. చివరికి ఓడిపోయాడు.మనముఖ్యమంత్రి జగన్ కూడా మరలా ముఖ్యమంత్రిపదవిలో కొనసాగటానికి ఎవరికితెలియకుండా, రహస్యంగా40 రోజులపాటు స్వరూపానందచేత రాజశ్యామలయాగం చేయించాడు .ఇందులో రహస్యం ఎందుకో ?ప్రజాధనం ఇలా యజ్ఞాలకు యాగాలకు తగలెయ్యటం రాజ్యాంగవిరుద్ధం..రాజ్యాంగంలోని లౌకికవాద విధానానికి వ్యతిరేకం . ఆపదవిలో ఉన్నవారు ఎవరుకూడా ప్రజాధనాన్ని ఇలా మతపరమైన వాటికి వినియోగించరాదు. అయినా యాగమువలన ముఖ్యమంత్రిపదవి రిజర్వ్ అయిఉంటుందా ?? గారెంటీలేదు. ఇలాగె ఎన్నికలకుముందు కెసిఆర్ చేశాడు. ఓడిపోయాడు. ఇపుడు జగన్ కూడా అంతే ! మంత్రాలకు చింతకాయలు రాలవు.

నార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.





# ఇరాన్ అధ్యక్షుడు రైసీ మృతి

- అధ్యక్షుడి మరణం చమురు మార్కెట్లలో అస్థిరత
- చమురు, గోల్డ్, స్టాక్ మార్కెట్లపై ప్రభావం?

ఇరాన్... ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో హఠాన్మరణం చెందడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడి మరణం చమురు మార్కెట్లలో అస్థిరతను కలిగిస్తుందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. దీంతోపాటు పెట్టుబడిదారుల చమురు ఉత్పత్తి, ఎగుమతులపై ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే సోమవారం ఆసియా మార్కెట్లలో రైసీ మరణ వార్త తర్వాత చమురు ధరలు పెరిగినట్లు గుర్తు చేశారు. దీంతోపాటు ఇది స్టాక్ మార్కెట్ , బంగారం ధరలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని అంటున్నారు. ఈ ఘటన నేపథ్యంలో ఇరాన్ నాయకత్వం అనిశ్చితి చమురు మార్కెట్లో అస్థిరతకు దారితీయవచ్చని అన్నారు. ఎందుకంటే ఇరాన్ చమురు ఉత్పత్తి, ఎగుమతుల గురించి పెట్టుబడిదారులు ఆందోళన చెందుతారని ప్రస్తావించారు. అయితే ఇరాన్ చమురు ఉత్పత్తిలో అంతరాయం ఏర్పడితే అది ప్రపంచ చమురు సరఫరాలు, ధరలపై కూడా ప్రభావం చూపుతుంది. ఎందుకంటే ఇరాన్ ప్రధాన చమురు ఉత్పత్తి దేశంగా ఉంది. ఇక్కడ ఉత్పత్తి, సరఫరా తగ్గితే ఈ దేశంపై ఆధారపడిన మిగతా దేశాల్లో ధరల్లో హెచ్చుతగ్గులు ఉండే ఛాన్స్ ఉంది. ప్రపంచంలో భౌగోళిక రాజకీయ అస్థిరత్వం ఉన్నప్పుడల్లా బంగారానికి డిమాండ్ పెరుగుతుంది.

# కొత్త ఫైర్ బ్రాండ్ ఎవరు?

- తెలంగాణపై దృష్టి సారించిన కాంగ్రెస్ అధిష్టానం
- జోడు పదవుల్లో సీఎం రేవంత్ రెడ్డి
- సమర్థవంతమైన నేత ఎంపిక కోసం కసరత్తు

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ తమ కొత్త ఫైర్ బ్రాండ్ పై దృష్టి సారించింది. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా జోడు పదవుల్లో రేవంత్ రెడ్డి కొనసాగుతున్నారు. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్ష పదవికి సమర్థుడైన వ్యక్తిని కాంగ్రెస్ అధిష్టానం అన్వేషిస్తోంది. ముఖ్యంగా పీసీసీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ అధిష్టానం అంచనాలకు మించి రేవంత్ రెడ్డి రాణించారు. దీంతో ఆయన స్థాయి వ్యక్తికే పీసీసీ అధ్యక్ష బాధ్యతలు కట్టబెట్టాలని భావిస్తోంది. తెలంగాణలో 2021లో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వాగ్దాటి, సూటి విమర్శలు, ముక్కుసూటితనంగా మాట్లాడటం, చెప్పాలనుకున్న విషయాన్ని కుండబద్దలు కొట్టడం, ఎక్కడా తొట్రుపాటు లేకుండా అనర్గళంగా మాట్లాడటం వంటి వాటి ద్వారా రేవంత్ రెడ్డి ఫైర్ బ్రాండ్ గా పేరొందారు. ఈ విషయాల్లో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధీటుగా నిలిచారు. కేసీఆర్ కు తాను మాత్రమే ప్రత్యామ్నాయం అని నిరూపించుకోవడంతోనే రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు పట్టం కట్టారు. అయితే అసెంబ్లీ ఎన్నికలతోపాటు తాజాగా పార్లమెంటు ఎన్నికలు కూడా ముగిశాయి. దీంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రేవంత్ స్థానంలో కొత్త ఫైర్ బ్రాండ్ ను అన్వేషిస్తోంది. బీఆర్ఎస్ అధినేత, నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ధాటికి కుదేలయిన తెలంగాణ కాంగ్రెస్ ను దాదాపు ఒంటి చేత్తో అధికారంలోకి తెచ్చిన ఘనత రేవంత్ రెడ్డిదే అనడంలో ఎవరికీ ఎలాంటి అతిశయోక్తులు అవసరం లేదు.

ఈ నేపథ్యంలో అలాంటి సమర్థత ఉన్న నేతకే పీసీసీ పగ్గాలు అప్పగించాలని కాంగ్రెస్ అధిష్టానం భావిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఆ స్థానాన్ని సొంతం చేసుకుని పార్టీని ముందుండి నడిపించగల సమర్థులైన రేవంత్ రెడ్డి వంటి నాయకులు కనిపించడం లేదంటున్నారు. కొంతలో కొంత సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవిని కట్టబెట్టవచ్చని ప్రచారం జరుగుతోంది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో జగ్గారెడ్డి సంగారెడ్డిలో ఓటమి పాలయ్యారు. మరోవైపు కర్ణాటకలో డీకే శివకుమార్ కు ఉప ముఖ్యమంత్రి పదవితోపాటు పీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారని.. అలాగే తనకు కూడా పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరుతున్నట్టు చెబుతున్నారు. ఇంకోవైపు ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయిన మధు యాష్కీ గౌడ్ కూడా పీసీసీ అధ్యక్ష పదవికి పోటీ పడుతున్నట్టు సమాచారం. ఆయన బీసీ కార్డును ప్రయోగిస్తున్నట్టు తెలుస్తోంది. అలాగే ఎస్సీల నుంచి అద్దంకి దయాకర్, బీసీల నుంచి మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ కూడా పీసీసీ అధ్యక్ష పదవిపై కన్నేశారంటున్నారు. అయితే రేవంత్ రెడ్డి అంత సమర్థుడు మాత్రం ఇప్పటిదాకా అధిష్టానానికి లభించలేదని అంటున్నారు. అలాంటి నాయకుడు దొరికితే పీసీసీ అధ్యక్షుడి మార్పు ఉంటుందని చెబుతున్నారు.



## రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు

# సోనియాగాంధీని ఆహ్వానిస్తాం

### తెలంగాణ కేబినెట్ నిర్ణయం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జూన్ 2న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని తెలంగాణ మంత్రివర్గం నిర్ణయించింది. సోమవారం మధ్యాహ్నం ఈసీ షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన అనంతరం సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాష్ట్ర అవతరణ వేడుకలు, ధాన్యం కొనుగోలు తదితర అంశాలపై చర్చించారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ధాన్యం కొనుగోళ్లపై కూడా కేబినెట్లో చర్చించారు. ఈ బాధ్యత పూర్తిగా ఆయా జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా చివరి గింజ వరకు కొనాలని ఆదేశాలు జారీ చేసింది. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని కేబినెట్ తీర్మానం చేసింది.

## ప్రేమేందర్ రెడ్డిని గెలిపించి

# ప్రభుత్వ నిరసన వ్యక్తం చేయాలి

### మాజీ మంత్రి ఈటల రాజేందర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: పట్టణ నియోజకవర్గంలో బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించి రాష్ట్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని బిజెపి సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ సూచించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడలో గ్రాడ్యుయేట్ల సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్, బిబి పాటిల్. కోదాడ నియోజకవర్గంలో 13,706 ఓట్లు ఉన్నాయి. చరిత్ర నిర్మాతలు పార్టీలు, నాయకులు కారు ప్రజలు మాత్రమే. మోదీ ముచ్చటగా మూడోసారి ప్రధాని కావాలని ప్రజలు భావిస్తున్నారు. నల్లగొండలో బీజేపీకి డిపాజిట్ రాదు అనేది అవగాహన లేనివారు అహంకారంతో మాట్లాడేవి. ఎన్ని డబ్బులు పెట్టినా ధర్మం న్యాయం గెలుస్తుందన్నారు. బీజేపీకి 12 సీట్లు గెలుస్తం అని అమిత్ షా మాట్లాడారు. అదే నిజం కాబోతోంది. మొన్ననే నీకు ఓటు వేసి మోసపోయినం ఈసారి బీజేపీకి ఓటువేస్తాం అని ప్రజలు డిసైడ్ అయ్యారు. నాలుగవ తారీఖు డబ్బాలు ఇప్పాక మీ సంగతి ఎందో తెలుస్తుంది. ఇక్కడ ఉన్న మంత్రిగారు బీజేపీకి డిపాజిట్ రాదు అని చెప్పున్నారట మీ కుర్చీ కిందకు నీళ్ళు వచ్చాక తెలుస్తుంది బీజేపీ ఎంది అనేది. ప్రపంచంలో స్ట్రాంగ్ లీడర్ మోదీ.

కాశ్మీర్ సమస్య తీర్చారు. లాల్ చౌక్ లో త్రివర్ణ పతాకాన్ని స్వేచ్ఛగా ఎగురవేసే పరిస్థితి తీసుకువచ్చారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆపి మన విద్యార్థులను తీసుకువచ్చిన ఘనత మోదీ గారిది. ప్రపంచ యుద్ధం సమయంలో ఎక్కడ ఇలా జరగలేదు. అందుకే మోదీ గ్రేట్. అమెరికా సేనేటర్లు జై మోదీ అని నినాదం చేసే స్థాయికి భారత దేశం ఔన్నత్యం పెంచారు. 12 కోట్ల టాయిలెట్స్ కట్టించి మహిళల ఆత్మగౌరవం కాపాడారు. జనదన్ అకౌంట్ ఓపెన్ చేసి.. డిజిటల్ ట్రాన్సాంక్షన్ తీసుకువచ్చారు. అమెరికాలో ఇది పదేళ్లు పడితే భారత్ లో మూడేళ్లే పట్టింది. కాంగ్రెస్ హయాంలో కోల్ స్కాం, బోఫోర్స్ స్కాం, 2 స్కాంలు జరిగాయి. మంత్రులే జైళ్లకు పోయారు. ఇందిరా గాంధీ గరీబీ హటావో నినాదం ఇచ్చారు. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ రాహుల్ గాంధీ అదే నినాదం ఇస్తున్నారు అంటే వారు చేసిన అభివృద్ధి అర్థం చేసుకోండి. ఈ పదేళ్లలో నేషనల్ హైవేలు డబుల్ చేసిన ఘనత మోదీ. 76 ఉన్న ఏర్పోర్ట్స్ 153 చేశారు.

నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది. 500 ఏళ్ళ కల రామమందిరం నిర్మించి భారత సంస్కృతి సాంప్రదాయాలు కాపాడిన బిడ్డ మోదీ. మోదీ హయాంలో బాంబుల మోతలు లేవు, తెగిపడ్డ శరీరాలు లేవు. ప్రజల పక్షాన ఉండే బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి గారిని గెలిపించండి అని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సమావేశంలో ఎంపీ బిబి పాటిల్, మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు భాగ్య రెడ్డి, బీజేపీ నాయకులు విద్యాసాగర్, స్థానిక నేతలు పాల్గొన్నారు. వరికి 500 రూపాయల బోనస్ ఇస్తా అని ఇవ్వడం లేదు. రేవంత్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఆరు నెలలు అయినా అమలు కావడం లేదు. హాస్పిటల్లో పనిచేస్తున్న సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వడం లేదు. కాంగ్రెస్ పాత స్వరూపం చూపిస్తుంది. బ్రాందీ షాపుల దగ్గర వసూళ్లు చేస్తున్నారు. కమీషన్లకు తెరలేపారు. అందుకే బీజేపీకి ఓటు వేసి గెలిపించండి ప్రజల పక్షాన నిలబడి కొట్లడే భాద్యత తీసుకుంటాం. రేవంత్ రెడ్డి పట్టభద్రుల ఓట్లు అడిగేముందు ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పించాలని కోరుతున్నారు. వారితరవున అడుగుతున్న..ఆర్టీసీ ఉద్యోగులు అపాయింట్మెంట్ డేట్ ఫిక్స్ ఎప్పుడు చేస్తారు, మహాలక్ష్మి పథకం డబ్బులు ఇవ్వకపోవడం వల్ల మాజీతాలు రావడంలేదు ఎప్పుడిస్తారో అడగమన్నారు. డ్రైవర్స్ కి ఒకరోజు, కండక్టర్స్ కి ఒకరోజు జీతాలు ఇస్తున్నారు ఒకే సారి ఇప్పించాలని అడుగుతున్నారు.

జిపిఎఫ్ వెంటనే విడుదల చేయాలి. విశ్వవిద్యాలయాల్లో స్కెలిటన్ స్టాఫ్ కూడా లేదు. ఆరునెలలు అయినా నింపే ప్రయత్నం చేయడం లేదు. నిర్వీర్యం కాకుండా వెంటనే నింపాలని డిమాండ్ చేస్తున్నా, 317 జీవోలో అన్యాయం జరిగిన వారికి న్యాయం చేస్తానని ఆశపెట్టి వారి ఆశలు అడియాశలు చేశారు. టీచర్ల మీద మీరు చేసిన లాఠీ ఛార్జ్ కి మూల్యం చెల్లించక తప్పదు. అతితక్కువ కాలంలోనే ప్రజల చేత ఛీ కొట్టించుకున్న సీఎం రేవంత్ రెడ్డి. 2500 రూపాయ లు ఇవ్వలేని కాంగ్రెస్ దేశవ్యాప్తంగా 8500 రూపాయలు ఎలా ఇస్తారు. మోసపు మాటలు చెప్పడంలో కాంగ్రెస్ నేతలు సిద్ధహస్తులు. మేధావివర్గం అయిన మీరు ఆలోచన చేసి ఓటు వేయాలని కోరుతున్నా. సమాజాన్ని సునిశితంగా పరిశీలించే మీరంతా ప్రజలకు దిక్సూచిలా ఉండాలని కోరుతున్నానన్నారు.

# కజకిస్థాన్‌లో భారత విద్యార్థుల హాస్టళ్ళపై దాడులు

### సీఎం రేవంత్ రెడ్డి ఆరా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కిర్గిజ్థాన్ రాజధాని బిష్కెక్లో గత రెండు మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్నాయి. ఈ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని... అందరూ క్షేమంగానే ఉన్నారని రాయబారి వెల్లడించారు. సోషల్ మీడియా పోస్టుల్లో అసత్య ప్రచారం సాగుతోందని... అందులో వాస్తవం లేదని తెలిపారు. కిర్గిజ్థాన్లో గొడవలకు సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతోన్న ప్రచారం వైరల్గా మారడంతో తెలుగు రాష్ట్రాలకు చెందిన అక్కడి విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

# పంట కాలువలను ప్రక్షాళన చేయాలి

### మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ



అమరావతి : గత ఐదేళ్లుగా పంట కాలువలు పూడికతీతకు నోచుకోలేదని వాటిని వెంటనే ప్రక్షాళన చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు కోరారు. ఉండి నియోజకవర్గం కాళ్ళ, ఆకివీడు, ఉండి మండలాలలోని పంట కాలవలు గుర్రపు డెక్క, కర్ర నాచు, కిక్కిసతో నిండిన అన్నయ్యకోడు వంటకాలువ, జువ్వలపాలెం వద్ద కర్ర నాచు, గుర్రపుడెక్కతో నిండిన వెంకయ్య వయ్యేరు కాలువతోపాటు, చెరుకువాడ చినకాపరం, పెదకాపవరం పలు పంట కాలువలను ఆయన స్థానిక సర్పంచ్లు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా పనిచేసిన పదేళ్లు పంట, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి నీటి ప్రవాహానికి ఇబ్బందులు లేకుండా చేశానని గుర్తు చేశారు. గడిచిన ఐదేళ్లలో ప్రభుత్వం గానీ అధికారులు గానీ కాలువల వైపు దృష్టి పెట్టకపోవడంతో అవి పూర్తిగా పూడుకుపోయి శివారు ప్రాంతానికి త్రాగునీరు అందని పరిస్థితికి చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి ప్రస్తుత వేసవిని దృష్టిలో ఉంచుకొని కాలువల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్ కి స్వయంగా వెళ్లి నియోజకవర్గంలోని పంట, మురుగు కాలువలు పరిస్థితిని వివరించి మెమరండం అందించారు. ఈయన వెంట కలవపూడి సర్పంచ్ గేదెల జాన్, మాజీ సర్పంచ్ ముదుండి మణిబాబు, నంబూరి త్రిమూర్తులు రాజు, వక్కపట్ల వంశీకృష్ణ, దిలీప్, కోరసిక నాగేశ్వరావు, గుడ్ల సతీష్, దివిలి శ్రీను తదితరులు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు బాధ్యత కలెక్టర్లదే

- తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలివే
- తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్బాబు మీడియాకు వెల్లడించారు. అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే సేకరించాలని నిర్ణయం. ఎంఎస్పీ కంటే ఒక్క రూపాయి కూడా తక్కువ చెల్లించకూడదని నిర్ణయం. రాష్ట్రానికి అవసరమైన సన్న బియ్యం అంతా రాష్ట్రంలోనే సేకరిస్తాం.

సన్న వడ్లకు క్వింటాల్కు రూ.500 బోనస్. నకిలీ విత్తనాల విక్రయదారులపై కఠిన చర్యలు. ప్రభుత్వ పాఠశాలల ఆధునీకీకరణకు రూ.600 కోట్లు కేటాయింపు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై మంత్రి శ్రీధర్బాబు అధ్యక్షతన కేబినెట్ సబ్కమిటీ సమావేశమైంది. కాళేశ్వరం ప్రాజెక్టులో మరమ్మతులు చేయాలని నిర్ణయం. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం. మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం విషయంలో ఎన్డీఎస్ఏ సూచనలకనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. "మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే సరి అవుతుందన్న గ్యారెంటీ లేదని, నీరు నిల్వ చేసే పరిస్థితి కూడా లేదని ఎన్డీఎస్ఏ కమిటీ చెప్పింది. అందుకే, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నాం" అన్నారు.

# జూన్ 8, 9 తేదీల్లో చేప ప్రసాదం పంపిణీ

### బత్తిని కుటుంబ సభ్యులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: చేప ప్రసాదం పంపిణీ జూన్ 8 ఉదయం 11 నుంచి జూన్ 9 ఉదయం 11 గంటల వరకు ఉంటుందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో పంపిణీ ఉంటుందని తెలిపారు. చేప ప్రసాదం కోసం వచ్చేవారికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఇక్కడి చేప ప్రసాదం తింటే ఆరోగ్యానికి మంచిదని పలువురి నమ్మకం.

# మేడారం ఆలయ అధికారులు కీలక ప్రకటన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మేడారంలోని వనదేవతలు సమ్మక్క, సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని ఈ నెల 29, 30 తేదీల్లో మూసివేస్తున్నట్లు పూజారులు ప్రకటించారు. స్థల కేటాయింపుపై ప్రభుత్వం, దేవాదాయ అధికారుల తీరును నిరసిస్తూ ఆ తేదీల్లో ప్రాంగణం వద్ద ధర్నా నిర్వహించనున్నామని ఆదివారం వెల్లడించారు. 1993లో మేడారం జాతర భవిష్యత్తు అవసరాల కోసం వరంగల్లోని కేంద్ర కారాగారానికి ఎదురుగా 1000 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఇందులో ఏడాది క్రితం భద్రకాళి, మెట్టుగుట్ట, మేడారం జాతర నిధులతో ధార్మిక భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని, స్థలాన్ని భద్రకాళి దేవస్థానం అధీనంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, స్థలం వనదేవతలదని, నిర్మాణ ఖర్చులను జాతర ఆదాయం నుంచి ఇస్తామని, స్థలం, భవనం అప్పగించాలని పూజారులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై మంత్రి సీతక్క, కలెక్టర్, దేవాదాయశాఖ అధికారులకు వినతిపత్రాలిచ్చినా స్పందన లేకపోవడంతో గద్దెలు, ప్రాంగణానికి తాళాలు వేసి, ధర్నా నిర్వహించనున్నామని పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు, పూజారులు ఆదివారం తెలిపారు.

## ఏపీలో ఇసుక దందాపై

# సుప్రీం సీరియస్

- ప్రత్యేకంగా స్వతంత్ర కమిటీ వేయాలని ఆర్డర్
- ఎన్జీటీ ఆదేశాల ఆధారంగా సుప్రీం ఆగ్రహం
- ఇప్పుడు తెలంగాణలోనూ అదే తరహా తీర్పు రాబోతోందా?



అమరావతి బ్యూరో, ప్రతినిధి: గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇసుక మాఫియా తో కుమ్మక్కై కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాలో మానేరు నదిలో విధ్వంసానికి పాల్పడుతూ వేలకోట్ల రూపాయల అక్రమార్జనకు, ఇసుక దోపిడీకి ముగింపు రాబోతోందా? గత ప్రభుత్వ హయాంలో జరిగిన అదుపులేని అవినీతికి పాత్రధారులందరూ తగిన మూల్యం చెల్లించుకోబోతున్నారా? రేపు వెలువడనున్న నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ కరీంనగర్, పెద్దపల్లి భూపాలపల్లి జిల్లాలో సాగు, తాగునీటి ఆధారమైన మానేరు నదిని ఇసుకాసురులు పూర్తిగా దోచేశారు. కరీంనగర్ నుంచి మొదలుకొని.. మంథని వరకు నదిలో ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలన్నీ అడుగంటాయి. కాంట్రాక్టర్లు వందలు, వేల కోట్ల రూపాయలు సంపాదించారు.

స్థానిక పోలీసులు, అధికారులు.. చివరకు జిల్లా స్థాయి అధికారుల దాకా ఎవరూ ఏమీ చేయలేక పోయారు. అందుకే మానేరు నదీ పరీవాహక ప్రాంతాలకు చెందిన కొన్ని గ్రామాల ప్రజలు మానేరు పరిరక్షణ కమిటీగా ఏర్పడి పోరాటం చేశారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్కు వెళ్లారు. ఎన్జిటి పలుసార్లు అధికారులపై ఫైర్ అయ్యింది. రేపు ఫైనల్ జడ్జిమెంట్ జరగబోతోంది. ప్రాణాలకు తెగించి ఇన్నాళ్లు పోరాడిన మానేరు పరీవాహక ప్రాంత ప్రజలు ఎన్జీటీ తలువు కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

ఇన్నాళ్లుగా మా పోరాటానికి పాత్రికేయులు సహకరించిన తీరు మరవలేనిది. ఇప్పుడు దీనిని కేవలం కరీంనగర్ జిల్లాకు చెందిన సమస్యగానే చూడకుండా యావత్ తెలంగాణ సమస్యగా గుర్తించి రాష్ట్రస్థాయి పాత్రికేయులు కూడా రేపటి తీర్పుపై దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

# ధరణి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

- ప్రజావాణి పెండింగ్
- దరఖాస్తులను క్లియర్ చేయాలి
- తాసిల్దార్లను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సమగ్ర నివేదికలు తయారు చేయడం, ధరణి పెండింగ్ దరఖాస్తులు, ప్రజావాణి పెండింగ్ సమస్యలపై సంబంధిత తాసిల్దారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో ధాన్యం జిల్లాలో ఇప్పటివరకు ఎగుమతి, దిగుమతి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉన్న ధాన్యం సంబంధిత వివరాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లాలో ప్రజావాణి దరఖాస్తులు తాసిల్దారుల స్థాయిలో ఆన్లైన్ లాగిన్ పాస్వర్డ్ ఇవ్వడం జరిగిందని ప్రజలు అందించిన పెండింగ్ దరఖాస్తులను తీసుకున్న చర్యలపై ఆన్లైన్లో క్లియర్ చేయాలి అన్నారు. జటిలమైన సమస్యలపై అవసరం అయితే క్షేత్రస్థాయిలో పర్యటన చేసి నివృత్తి చేయాలన్నారు. ప్రజావాణి సమస్యల జూన్ 07 తారీఖు వరకు పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు ఆర్డీవో మెదక్ రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో శ్రీనివాసులు సంబంధిత తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మోడీ ప్రపంచంలోనే స్ట్రాంగ్ లీడర్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచంలోనే అతిశక్తివంతమైన నాయకుడని బిజెపి సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మంలో గ్రాడ్యుయేట్ల సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్. వినోద్ రావు నేను ఖమ్మం అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పారు. లక్ష ఓట్లు తేగలిగితే నువ్వు గెలిచినట్టే లెక్క అని చెప్పాను. గతంలో కాంగ్రెస్ పార్టీ వాళ్లు మా పార్టీని ఓడ కొట్టేవాళ్ళు పుట్టలేదు. రెండు సీట్లున్న భారతీయ జనతా పార్టీ మాతో ఎప్పుడు పోటీ పడాలే, ఎప్పుడు గెలవాలి అన్న భావన ఉండే కానీ బిజెపి పార్టీ మోడీ గారిని ప్రధాని అభ్యర్థిగా ఎన్నిక చేస్తే... దేశం అంతట సంకీర్ణ రాజకీయాలతో ఈ దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయి, స్టేబుల్ గవర్నమెంట్ ఉండాలని దేశం భావించింది కాబట్టి మొట్టమొదటిసారిగా 270 సీట్లు గెలిపించి మోడీ గారు, దేశాన్ని గొప్పగా పరిపాలించండని ఆశీర్వదించారు. ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్, ఆప్ కీ బార్ చార్ సౌ పార్ ఈ రెండు నినాదాలు ప్రజాగర్భంలో పుట్టాయి.

మోడీ ఎప్పుడు నేనొక కులానికి పరిమితం అని చెప్పలేదు. సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయస్ అని చెప్పారు. ఈ దేశంలో త్రిపుల్ తలాక్ పేరిట విడాకులు ఇస్తే ఆ భార్యా పిల్లలు ఎటు పోవాలి అని భావించి త్రిబుల్ తలక్ ను ధైర్యంగా రద్దు చేసిన వ్యక్తి మోడీ ఇవ్వలేదు, ను ఏ దావఖానాలో తీసుకోవడంలేదు. డబ్బులతో దావఖానల్లో చూపిచ్చుకునే పరిస్థితి వచ్చింది. తెలంగాణ రాష్ట్రంలో వసూళ్ల రాజ్యం మొదలైంది. దేశంలో ఆడబిడ్డలకు 12 వేల టాయిలెట్స్, కాబట్టి వారి గెలువు కోసం తెలుగుదేశం పార్టీ, ఎమ్మార్పీఎస్, అడ్వకేట్లు, డాక్టర్లు ముందుకు వచ్చారు.



## సెక్రటేరియట్‌కు వీసీల పంచాయతీ

● నేటితో ముగియనున్న పదవీకాలం

● కొత్త వీసీల కోసం ప్రభుత్వం కసరత్తు

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది వర్సిటీలకు నేటితో (మంగళవారం) పదవీకాలం ముగియనుంది. ప్రస్తుతం వీసీల పంచాయితీ సెక్రటేరియట్కు చేరింది. పాత వైస్ చాన్సలర్లపై ఫిర్యాదులు, కొత్త వీసీ పోస్టుల కోసం బ్యాక్ డోర్ పాలిటిక్స్ తెరపైకి వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా వీసీ పోస్టుల కోసం 1300కు పైగా దరఖాస్తులు వచ్చి చేరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ఒక్కో వీసీపై రెండంకెల ఫిర్యాదులు నమోదు అయ్యాయి. ఇప్పటికే కాకతీయ యూనివర్సిటీ వీసీపై విజిలెన్స్ ఎంక్వైరీకి ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. మరోవైపు విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం వర్సెస్ వీసీల పంచాయతీగా పరిస్థితులు మారాయి.

వారం రోజుల క్రితం సెక్రటేరియట్లోని బుర్ర వెంకటేశంతో తెలుగు యూనివర్సిటీ వీసీ వాగ్వాదానికి దిగిన విషయం తెలిసిందే. మరోవైపు కొత్త వీసీల నియామకానికి ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. 9 వర్సిటీలకు దాదావు 14 వందల అప్లికేషన్లు వచ్చి చేరాయి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలు మళ్ళీ జరగకుండా ఉండేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈసీ అనుమతి ఇస్తే కొత్త వీసీలను సర్కార్ ప్రకటించనుంది. వీసీల ఎంపికకు సీఎస్ శాంతి కుమారి అధ్యక్షతన సెర్చ్ కమిటీని ప్రభుత్వం నియమించింది. సెర్చ్ కమిటీ ఫైనల్ చేసిన ముగ్గురి పేర్లలో ఒకరిని వీసీగా గవర్నర్ నియమించనున్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలో సత్తా చాటుతాం



● కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ఊదరగొట్టింది ● అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చి.. హామీలను అమలు చేయడంలో విఫలం ● 1.8 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం.. 15 సీట్లలో ఐదారు వేల ఓట్ల తేడాతో ఓటమి ● ఈ పదిహేనులో 7 నుంచి 10 గెలిచినా మా ప్రభుత్వం వచ్చేది ● బీఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు .. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి ● అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యాం ● బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టింది. మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్మెంట్లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదావు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృఎష్టించాం. హైదరాబాద్తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు.

**కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు**

మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్ను కేటీఆర్ నిలదీశారు.

తెలంగాణలో ఏ గ్రామానికి, పట్టణానికి, జిల్లా కేంద్రానికి వెళ్లిన ప్రస్ఫుటమైన మార్పు కనబడుతుంది. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. కేసీఆర్ హయాంలో రైతుబంధు నాట్లు వేసేటప్పుడు పడ్డది. కానీ రేవంత్ ప్రభుత్వంలో ఓట్లు వేసేటప్పుడు పడ్డది. కోతలప్పుడు వేస్తారా రైతుబంధు. నాట్లప్పుడు వేస్తే విత్తనాలకు, ఎరువులకు ఆ నగదు ఉపయోగపడేది అని కేటీఆర్ తెలిపారు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలి. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్కు 39 సీట్లు వచ్చాయి. 1.8 శాతం ఓట్ల తేడాతో ఓడిపోయాం. 15 సీట్లలో ఐదారు వేల ఓట్ల తేడాతో ఓడిపోయాం. ఈ పదిహేనులో 7 నుంచి 10 గెలిచినా ప్రభుత్వం వచ్చేది అని కేటీఆర్ తెలిపారు

## రేషన్ కార్డుల కోసం ఎదురు చూపులు




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలం గాణలో కొత్త రేషన్ కార్డుల కోసం లక్షలాది మంది ఎదురు చూస్తున్నారు. గత కొన్నేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడ్డారు. అయితే మీరు కూడా కొత్తరేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నట్లయితే మీకో శుభవార్త. కొత్త రేషన్ కార్డులపై తెలంగాణ సర్కార్ త్వరలో కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. అయితే ప్రకటన చేసినట్లయితే ఎంతో మందికి ఊరట కలుగనుందనే చెప్పాలి. గత ప్రభుత్వ హయాంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పినా ఇప్పటి వరకు ఎలాంటి కార్డులు జారీ కాలేదు. దీంతో ప్రజల నుంచి వ్యతిరేకత చాలా ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులపై కీలక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇటీవల తెలంగాణలో అధికారంలోకి వచ్చిన రేవంతడ్డి సర్కార్ కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టనుంది. అయితే ఎన్నికల కోడ్ ఉన్నందున కొత్త రేషన్ కార్డుల అంశం జాప్యమవుతోంది. కొత్త రేషన్ కార్డుల కోసం ఎంతగానో ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పే అవకాశాలు ఉన్నాయి.

త్వరలో కొత్త రేషన్ కార్డులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. త్వరలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేయనున్నట్లు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. తన సొంత నియోజకవర్గం పాలేరులో ప్రజల వద్దకే మంత్రి పొంగులేటి కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పొంగులేటి మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన విధంగానే ఆరు గ్యారంటీలు అమలు చేసి తీరుతామని, కొత్త రేషన్ కార్డుల జారీకి శ్రీకారం చుట్టనున్నట్లు చెప్పారు. అంతేకాకుండా ఇందిరమ్మ ఇళ్లపై కూడా కీలక వ్యాఖ్యలు కూడా చేశారు.

రాష్ట్రంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు త్వరలోనే అర్హులు అందరికీ కొత్త పెన్షన్లు, పెంచిన పెన్షన్లు, కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఆయన తెలిపారు. దీంతో వీటన్నింటిపై రాష్ట్ర ప్రజలు ఎంతగానో ఆశలు పెట్టుకున్నారు. అలాగే పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ ముగియగానే నియోజకవర్గంలో అభివృఎద్ధి పనులు మొదలు పెడాతానని వెల్లడించారు.

# ఫీజుల దోపిడీని అరికట్టండి



● కార్పొరేట్ కాలేజీలు, పాఠశాలలను కట్టడి చేయాలి

● అధిక ఫీజులు, డొనేషన్లతో ప్రజలను పీల్చుకుతింటున్న కార్పొరేట్ సంస్థలు

● విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీతో చర్చలు జరిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరి కట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృఎష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అధిక ఫీజులు, డొనేషన్లతో ప్రజలను పీల్చుకుతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ తో సహా ప్రధాన నగరాలలో వరంగల్, కరీంనగర్, మహబూబ్నగర్, నల్గొండ, ఖమ్మం తదితర పట్టణాలకు విస్తరించిన కార్పొరేటు కాలేజీలు , పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల వద్ద ఫీజులు , డొనేషన్ల పేరు మీద లక్షల రూపాయలు వసూలు చేస్తూ ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా అక్రమంగా వసూలు చేస్తువు ఈ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని .కృఎష్ణయ్య విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో చర్చలు జరిపారు. ఈ కార్పొరేటు విద్యా సంస్థలు పిల్లలకు చదువు చెప్పాలి. మంచి విద్యాప్రమాణాలు గల విద్యను అందివ్వాలనే దృఎక్పథంతో ప్రస్తుత విద్యా సంస్థలు నడుపడం లేదు. కేవలం వ్యాపార దృఎక్పథంతో ఈ సంస్థలు నిర్వహిస్తున్నారు. వీరి అక్రమాలను అరికట్టకపోతే రాష్ట్ర ప్రజలు అప్పులపాలై పోతున్నారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలోని రైతుల ఆత్మహత్యలకు ఈ కార్పొరేటు విద్యాసంస్థల దోపిడి కూడా ఒక ప్రధాన కారణమని ఆర్. కృఎష్ణయ్య తెలిపారు. ప్రజలు గొప్పలకు పోయి అలాగే తమ పిల్లలకు మంచి నాణ్యమైన విద్య అందిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు యుంటుందనే ఆశతో అప్పులు చేసి ఆస్తులు అమ్మి ఈ కార్పొరేటు కాలేజీల వ్యామోహంలో తమ పిల్లలను చేరుస్తున్నారు. కార్పొరేట్ కాలేజీల్లో, పాఠశాలలో ముఖ్యంగా శ్రీ చైతన్య, నారాయణ తదితర కాలేజీలు, పాఠశాలలు విచ్చలవిడిగా హద్దు పద్దు లేకుండా ఫీజులు ప్రతి ఏటా పెంచుతున్నారు. ప్రస్తుతం ఇంటర్ ఫస్టియర్ కు 3లక్షలు, ఏర్ కండిషన్ కాలేజీలకు 3లక్షల 50 వేలు వసూలు చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో కూడా 3, 4 లక్షలు వసూలు చేస్తున్నారు. ప్రజలకు విద్య - వైద్యం రాజ్యాంగ బద్ధముగా ఉచితంగా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ బాధ్యతను నెరవేర్చడానికి ప్రభుత్వం కె.జి. నుండి పి.జి. వరకు ఉచిత విద్య అందిస్తామని హామి కూడా ఇచ్చారు.

ఈ దిశలో అడుగులు వేస్తున్న సమయంలో ఈ కార్పొరేటు విద్యా సంస్థలు రాష్ట్రాన్ని భ్రష్టుపట్టిస్తున్నాయి. ఈ సంస్థలు విద్యతో వ్యాపారం చేస్తున్నారు .పైగా ఈ కార్పొరేటు విద్యాసంస్థలు ఒక్కొక్క యాజమాన్యం క్రింద వందల సంఖ్యలో జూనియర్ కాలేజీలు పాఠశాలలు నడువుచున్నారు. రాష్ట్రంలో మొత్తం జూనియర్ కాలేజీలలో 9.78 లక్షల మంది విద్యార్థులు ఉంటే గురుకులాలు, ప్రభుత్వ కాలేజీల్లో చదువుతున్నది 3.29 లక్షల మంది మాత్రమే. అంటే 6.49 లక్షల మంది (70 శాతం) ప్రైవేట్ కార్పొరేట్ కాలేజీల్లోనే చదువుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఒక యాజమాన్యం క్రింద ఒక విద్యా సంస్థ మాత్రమే నిర్వహించాలి. కానీ ఇందుకు విరుద్ధంగా వందల సంఖ్యలో ఎలా నిర్వహిస్తున్నారు. దీనిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. అలాగే రకరకాల పేర్లతో లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. దీనిని అరికట్టడానికి ప్రభుత్వం వెంటనే ఒక ఆర్డినెన్సు తీసుకురావాలి, ఆ తర్వాత అసెంబ్లీలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని చేయాలి. రాష్ట్ర ప్రజలను అప్పుల బారిన పడకుండా ప్రభుత్వపరంగా ఈ విద్యా సంస్థల అగడాలను, దోపిడిని అరికట్టాలని కృఎష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఫీజుల నియంత్రణలో పలు రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి. రాజస్థాన్, ఆంధ్ర ప్రదేశ్, గుజరాత్, ఢిల్లీ రాష్ట్రాలలో పటిష్టమైన విధానాలను అనుసరిస్తున్నాయి. విద్యా రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రతి ఒక్కరికీ అందుబాటులో యుండాలి. ఆ విధంగా ప్రభుత్వ విధానాలు యుండాలి. మన దగ్గర ఫీజుల నియంత్రణను ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. ప్రేవేటు యజమాన్యాలకు ఇష్టరీతిగా, స్వేచ్ఛగా వదిలి పెట్టరాదు. ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలు, పాఠశాలలు ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు పాతరేస్తున్నాయి. చాలా కాలేజీలలో, పాఠశాలలో సరియైన వసతి సౌకర్యాలు యుండవు. కొన్ని కాలేజీలకు వచ్చిన గుడ్ విల్ తో అమ్మి ప్రచారం చేసి సొమ్ము చేసుకుంటున్నారు. విద్యాశాఖ అధికారులు ఎలాంటి సూపర్ వైజన్, నియంత్రణ లేదు. లంచాలకు మరిగి చూసి చూడనట్లు పోతున్నారు.

రాష్ట్రంలో ఈ విద్యా వ్యాపారంగా మార్చి వేల కోట్లలో ఫీజులు వసూలు చేస్తున్న ఫీజుల నియంత్రణను విద్యా శాఖ అధికారులు గాలికొదిలేసింది. ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నది. కార్పొరేట్ కాలేజీల, పాఠశాలల మాఫియాను ఆదువు చేయలేకపోతున్నారు. దీంతో యాజమాన్యాలు రెచ్చిపోతున్నాయి. ఇదే సందర్భంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయవలసిన అవశ్యకత యుంది. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా యున్న 40 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలి. అలాగే ప్రతి పాఠశాలలో ఇంగ్లీషు మీడియం సెక్షన్లు ప్రారంభించాలి. అలాగే మౌలిక సదుపాయాలైనటువంటి లైబ్రరీ, ల్యాబ్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ఆట స్థలాలు తదితర సౌకర్యాలు కల్పించాలి. అప్పుడు విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల వైపు పరుగులు తీస్తారని కృఎష్ణయ్య తెలిపారు. ఈ ప్రతినిధి వర్గంలో నీలం వెంకటేష్, గుజ్జ సత్యం, గోరేగే మల్లేశ్ యాదవ్, ఋషి కుమార్, నిఖిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ హటావో దేశకు బచావో అంటున్న ప్రజలు

**మాజీ ఎంపీ వి. హనుమంత రావు**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః రాహుల్ గాంధీ మొగోడు ఎక్కడికి పారిపోలేదని, మోడీ కావాలని తప్పుడు ఆరోపణలు చేస్తున్నడని మాజీ ఎంపీ వి.హనుమంత రావు విమర్శించారు. సోమవారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో అమట్లాడారు. మోడీ రైతుల నోట్లో మట్టి కొట్టిండు. మోడీ హటావ్ దేశ్ కి బచావ్ అని దేశ ప్రజలు కోరుకుంటున్నారు. రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ పాద యాత్ర చేశాక ప్రజల సమస్యలు తెలుసుకున్నాడు. అమేథీ రాయ బరేలిలో కాంగ్రెస్ ఖచ్చితంగా గెలుస్తుంది. ఈ సారి ఇండియా కూటమి గెలుస్తుంది నేడురాజీవ్ గాంధీ 33 వర్థంతి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని వర్ధంతి కి రావాలని లెటర్ రాసిన అని అన్ని జిల్లాల్లో కాంగ్రెస్ శ్రేణులు నివాళులు అర్పించాలని వీహెచ్ పిలువునిచ్చారు.

## వైట్ రేషన్ కార్డు లేకుండా ఆరోగ్యశ్రీ అమలు చేయడం అభినందనీయం

● ఆరు గ్యారెంటీల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశారు

● ఆరవ గ్యారెంటీ ఎన్నికల కోడ్‌తో నిలిచిపోయింది

● ఎన్నికల ఫలితాలు అనంతరం పూర్తిగా ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయి

● సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో వైట్ రేషన్ కార్డు లేకుండానే రాజీవ్ ఆరోగ్యశ్రీని అమలు చేయడం అభినందనీయమని మాజీ పీసీసీ సంయుక్త కార్యదర్శి డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు పథకాలు అమలు చేయడంలో భాగంగా రేషన్ కార్డులు జారీకి సమయం లేకుండానే పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో లబ్ధిదారులకు వైట్లే రేషన్ కార్డులు ప్రభుత్వం జారీలు చేయలేకపోయిందన్నారు.

అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోయినప్పటికీ వైట్ రేషన్ కార్డు జారీ చేయనప్పటికి అన్ని వర్గాల ప్రజలకు ఐదు లక్షల రాజు ఆరోగ్యశ్రీని 10 లక్షలకు పెంచుతూ అందరికి వర్తింపజేయడం హర్షించదగ్గ పరిణామం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి ఆరు గ్యారెంటీల్లో మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో బస్సు రవాణా సౌకర్యం, 2 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇవ్వడం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేయడం, ఐదు లక్షల నుండి 10 లక్షల రూపాయలకు రాజు ఆరోగ్యశ్రీ పథకం పెంచడం, ఇందిరమ్మ ఇల్లా లబ్ధిదారులకు మహిళలకు ఐదు లక్షల రూపాయలు వర్తింపజేయడం లాంటి పథకాలను అమలు చేశారని గుర్తు చేశారు. ఆరో పథకాన్ని ఎన్నికల కోడ్ ఉన్నందున పరిగణలోకి తీసుకోలేరని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

పార్లమెంట్ ఎన్నికల, ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసి ప్రజల సంక్షేమాన్ని కృఎషి చేసిందన్నారు. అయితే పేదలను పట్టించుకోని భారత రాష్ట్ర సమితి నాయకులు ఆరు గ్యారెంటీలను అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారని, వారు మాట్లాడిన మాటలకు బహుమతిగా ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కి బుద్ధి చెప్పారని అది ఎన్నికల ఫలితాల్లో తెలుస్తుందని డాకా రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. ఇదిలా ఉండగా భారతీయ జనతా పార్టీ మతతత్వంతో రాజకీయాలు చేస్తూ ప్రజలను విడదీస్తుందని ఆరోపించారు. ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో 14 ఎంపీ స్థానం కైవసం చేసుకుని కాంగ్రెస్ పార్టీ దేశంలో సైతం సోనియా గాంధీ రాహుల్ గాంధీ నాయకత్వంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఈసెట్ ఫలితాలు విడుదల

● రాష్ట్ర వ్యాప్తంగా ఈ సెట్ రాసిన 23 వేల 330 మంది విద్యార్థులు

● 95.86% శాతం మంది విద్యార్థులు క్వాలిఫై




తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: తెలంగాణ ఈ-సెట్ (తెలంగాణ ఇంజినీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్) ఫలితాలు విడుదలయ్యాయి. సోమవారం ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి ఈ-సెట్ ఫలితాలను విడుదల చేశారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరేందుకు ఈసెట్ నిర్వహించడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 23 వేల 330 మంది విద్యార్థులు ఈ సెట్ రాయగా.. వారిలో 22 వేల 365 మంది విద్యార్థులు క్వాలిఫై అయినట్లు లింబాద్రి వెల్లడించారు.

తెలంగాణ ఈ సెట్లో 95.86% శాతం మంది విద్యార్థులు క్వాలిఫై అయ్యారన్నారు. ఈ సెట్ బీఎస్సీ మ్యాథ్స్లో పెద్దపల్లికి చెందిన యాదగిరి మొదటి ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. ఈ సెట్ కెమికల్ ఇంజనీరింగ్లో ఏపీకి చెందిన మనోహర్ మొదటి ర్యాంక్ సాధించారన్నారు.ఈసెట్లో క్వాలిఫైన వారికి ఉన్నత విద్యా మండలి చైర్మన్ అభినందనలు తెలియజేశారు. జూన్ 2 నుంచి ఈ సెట్ అడ్మిషన్లు మొదలవుతాయని లింబాద్రి వెల్లడించారు.

కాగా.. ఈనెల 6వ తేదీన తెలంగాణ ఈసెట్ పరీక్షను నిర్వహించారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈసెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 99 కేంద్రాలను ఏర్పటు చేశారు. మొత్తం 200 మార్కులకు గానూ ఆన్లైన్ విధానంలో ఈ రాత పరీక్ష జరిగింది. ఇంజినీరింగ్, ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగాలకు ఈ పరీక్ష జరిగింది.

## బడి పంతుళ్లపై లాఠీలు బడుగు జీవులకు జూటా హామీలు

**రేవంత్ పాలనపై హరీశ్‌రావు ధ్వజం**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్రావు ధ్వజమెత్తారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృఎతి చెందారు. ఈ నేపథ్యంలో ఇవాళ దేవరకొండకు హరీశ్రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండలో హరీశ్రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృఎతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృఎతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు. అని హరీశ్రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు హరీశ్రావు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్రావు కోరారు. కాంగ్రెస్కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## హరీశ్ రావుకు మతి భ్రమించింది

**పీసీసీ అధికార ప్రతినిధులు భవాని రెడ్డి**



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః హరీశ్ రావు మతి మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి భవాని రెడ్డి ఆరోపించారు. పదేండ్ల మీ పాలనలో ప్రజలు చీదరించుకొని మిమ్ముల్ని బౌన్స్ చేశారని అన్నారు. సోమవారం గాంధీ భవన్లో ఆమె మీడియాతో మాట్లాడారు. కొత్తగూడెంలో రైతులకు భేడీలు వేసింది ఎవరు ప్రజలకు తెలుసు. ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వలేని అసమర్థ పాలన కేసీఆర్ ది. ప్రజలకి సుపరిపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది. 15 ఆగస్ట్ వరకు 2లక్షల ఋణ మాఫి చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. కేటీఆర్ ,హరీష్ రావు లకు గుబ గుయ్యిమనేలాగ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుస్తుండు రాకెష్ రెడ్డి ఎప్పుడైనా ఉద్యమాలు చేసిండా..సమస్యల పై పోరాడిన తీన్మార్ మల్లన్న పై ఎన్నో కేసులు ఉన్నవి భవానీ రెడ్డి అన్నారు. అనంతరం తెలంగాణ పీసిసి అధికార ప్రతి నిధి లింగం యాదవ్ మాట్లాడా రు. కేసీఆర్ గడిలపాలన కు వ్యతిరేకంగా పని చేసిన వ్యక్తి తీన్మార్ మల్లన్న. నిరుద్యోగులకు అండగా ఉండి పోరాటం మల్లన్న చేసిండు. మల్లన్న ను గెలిపిస్తే పట్టబద్రుల కు అండగా ఉంటడు,వారి కోసం పోరాటం చేస్తడు. నిరుద్యోగులకు యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంది. కేటీఆర్ ముసలి కన్నీరు కారుస్తుండు. పది ఏండ్ల లో మీరు ఒక్క ఉద్యోగం ఇచ్చారా కేటీఆర్ ఏ మొఖం పెట్టుకొని పట్టబద్రులను ఓట్లు అడుగుతున్నారు. పట్టబద్రులు మల్లన్నకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# దూసుకుపోతున్న మోడీ



**తనకు తానే సాటి ఎవరూ లేరు పోటీ**

**ఎన్నికల ప్రచారంలో తగ్గేదే లేదు**

**చరిత్ర సృష్టించాలన్న పట్టుదల**

**మూడోసారి అధికారం కోసం విశ్వ ప్రయత్నం**

దేశ చరిత్రలో హైట్రిక్ సాధించాలన్న పట్టుదలతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యోచిస్తున్నారు. ఇందులో భాగంగా ఏ మాత్రం తగ్గకుండా ప్రచారంలో దూసుకెళ్తున్నారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూనే ఒకవైపు హిందుత్వ్ని, మరోవైపు అభివృాఎద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రతిపక్షాలను తూర్పార పడుతున్నారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించిన తర్వాత ఏ ఒక్క రాజకీయ పార్టీ మూడుసార్లు అధికారం కైవస చేసుకోలేదు. రెండుసార్లు భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ఎన్డీఏ ప్రభుత్వాన్ని నడిపి ముచ్చటగా మూడోసారి అధికారాన్ని కైవసం చేసుకోవాలన్న పట్టుదలతో దూసుకెళ్తున్నారు. ఇందులో భాగంగా కలిసి వచ్చే పార్టీలతో పొత్తులు కొనసాగిస్తూనే ప్రతిపక్షాలను ధీటుగా ఎదుర్కొంటూ ముందుకు సాగుతున్నారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు, పశ్చిమ బెంగాల్ నుండి గుజరాత్ వరకు, ఉత్తర దక్షిణ భారతదేశాలతో పాటు ఈశాన్య రాష్ట్రాలను చుట్టేసి గెలుపు తమదేనని ధీమ వ్యక్తం చేస్తున్నారు.

అంచనాలకు భిన్నంగా వ్యవహరించటం దేశ ప్రధాని నరేంద్ర మోడీకి కొత్తేం కాదు. ఎన్నికల వేళ ఒక ఎజెండాతో బరిలోకి దిగటం.. దాన్ని ఎన్నికల మొదలు నుంచి పూర్తి అయ్యే వరకు ఫాలో కావటం పాత పద్ధతిగా చెప్పాలి. తాజాగా జరుగుతన్న సార్వత్రిక ఎన్నికల తీరును చూస్తే.. మొత్తం ఏడు ఫేజ్ లలో కొన్ని ఫేజ్ ల వరకు ఒకలా.. మిగిలిన ఫేజ్ లో మరోలా వ్యవహరించే ధోరణికి శ్రీకారం చుట్టారు నరేంద్ర మోడీ. తాజాగా ఆయన ఇచ్చిన సంచలన హామీ ఎవరిని లక్ష్యంగా చేసుకొని చేసినట్లు? అన్నది ప్రశ్నగా మారింది. మొదటి నాలుగు ఫేజ్ లకు ఒకలా.. ఐదో ఫేజ్ నుంచి మరోలా వ్యవహరిస్తున్న ఆయన.. మిగిలిన రెండు ఫేజ్ ప్రచారంలో మరెన్ని కొత్త అంశాల్ని తెర మీదకు తీసుకొస్తారో చూడాలి. ఐదో దశ పోలింగ్ సోమవారం) జరిగింది. దీనికి ఒక రోజు ముందుగా పశ్చిమబెంగాల్ లోని పురులియాలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన ప్రధాని నరేంద్ర మోడీ సంచలన హామీ ఇవ్వటం ఒక ఎత్తయితే ఎన్నడూ లేని విధంగా ప్రధాని మోడీ తన ఎన్నికల ప్రచారం ఎలాంటి అలుపు ఆవు లేకుండా నిర్వహించడం గమనార్హం. తాను దేశ ప్రజలకు మరో గ్యారెంటీ ఇవ్వనున్నట్లుగా చెప్పిన మోడీ.. నేను ఇప్పుడు చెబుతున్నా. ఇకపై అవినీతిపరులను జైలు బయట ఉండనివ్వను. దేశ ప్రజలకు మరో గ్యారెంటీ ఇస్తున్నా. జూన్ 4 తర్వాత మేం కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నాం. అనంతరం అవినీతిపరులు వారి పూర్తి జీవితాన్ని జైలులోనే గడపాల్సి ఉంటుంది అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యల్ని చూస్తుంటే.. ఎన్నికల్లో తాము విజయం సాధిస్తామన్న ధీమాతో పాటు.. ఫలితాల తర్వాత చోటు చేసుకునే రాజకీయ పరిణామాలకు ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేస్తున్నట్లుగా చెప్పాలి.

## ప్రధాని శరవేగం



మే 20 చివరి నాటికి, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఈ ఎన్నికల సీజన్లో 165 బహిరంగ ర్యాలీలు మరియు రోడ్ షోలను పూర్తి చేస్తారు, మే 30 నాటికి దాదావు 200 ప్రచార కార్యక్రమాలను పూర్తి చేయటం విశేం ప్రధాని రోజూ రెండు-మూడు కార్యక్రమాలని నిర్వహించారు. ఇక హోం మంత్రి అమిత్ షా ఇప్పటి వరకు 100 ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించారుఉ. మరియు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఆదివారం నాటికి 150 ఎన్నికల ప్రచార కార్యక్రమాలను పూర్తి చేసుకున్నారు. ఏదైనా ప్రధానమంత్రి ర్యాలీ లేదా రోడ్ షో బలమైన సీటులో పార్టీ మార్జిన్ను పెంచుకోవడానికి లేదా కష్టమైన సీటును కైవసం చేసుకునేందుకు ష్యూర్-షాట్ రెసిపీ అని వారు అంటున్నారు. మా అభ్యర్థులందరి నుండి ప్రధానమంత్రి ర్యాలీలకు విపరీతమైన డిమాండ్ ఉంది. ఈ లోక్సభ ఎన్నికలలో ప్రధానమంత్రి గరిష్ట సమయాన్ని వెచ్చించడమే లక్ష్యం, అని ఒక సీనియర్ బిజెపి నాయకుడు చెప్పారు. ఇది కాక బిజెపి డిజిటల్ ప్రచారంతో సపాటు, ప్రధానమంత్రి ర్యాలీలు మరియు రోడ్ షోలు ఓటర్లలో సమ్మిళిత ప్రభావాన్ని చూస్తాయని బిజెపి నాయకుడు చెప్పారు. 2019తో పోల్చితే మోడీ ఈసారి ఎక్కువ రోడ్ షోలు చేశారు, ఇది ప్రచార సాధనం, ఇది ప్రజల నుండి మరింత స్పందన పొందడానికి మరియు సూర్యాస్తమయం తర్వాత ప్రచారాన్ని పొడిగించడానికి బిజెపికి సహాయపడిందని చెప్పక తప్పదు.

## తృణమూల్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు

ప్రధాని నరేంద్రమోడీ పశ్చిమబెంగాల్లో ప్రతి ఎన్నిక సభలోనూ తృాఎణమూల్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీని ఎద్దేవా చేస్తూ సెటైర్లు వేశారు. బెంగాల్లోని ఉత్తర 24 పరగణాల జిల్లా బరాక్పూర్లో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో మోదీ ప్రసంగించారు. తృాఎణమూల్ కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్గాంధీ పేరును ప్రస్తావించకుండానే ఈ లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ యువరాజు వయస్సుకు మించికి ఓట్లు రావని ఎద్దేవా చేశారు. అంటే ప్రస్తుతం రాహుల్గాంధీ వయస్సు 53 సంవత్సరాలు కాబట్టి కాంగ్రెస్కు 53 కంటే ఎక్కువ సీట్లు రావని అన్నారు.

## ఇంతకూ మోడీ టార్గెట్ ఎవరు?

అన్నదిప్పుడు ప్రశ్నగా మారింది. ఇప్పటికే తన పదేళ్ల పాలనలో కేంద్ర విచారణ సంస్థలైన సీబీఐ.. ఐటీ.. ఈడీలను తన రాజకీయ ప్రత్యర్థులను ఇబ్బందులకు గురి చేసేందుకు వినియోగిస్తున్నట్లుగా తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. తాజా హామీ చూస్తే.. మోడీ పాలనలో సంచలన పరిణామాలు ఖాయమన్న మాట వినిపిస్తోంది. దేశ వ్యాప్తంగా ఎవరెవరు జైలుకు వెళతారన్నది ఒక లెక్క అయితే.. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎవరు జైలుకు వెళతారు? అన్నదిప్పుడు చర్చగా మారింది. రాజకీయ విభేదాలతో తమను లక్ష్యంగా చేసుకొని వేధింపులకు గురి చేస్తున్నట్లుగా మోడీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. తాజా వ్యాఖ్యలు ఈ వాదనకు మరింత బలోపేతం చేస్తాయంటున్నారు. ఏమైనా.. సంచలన పరిణామాలు కొత్త ప్రభుత్వంలో చోటు చేసుకోవటం ఖాయమని చెప్పక తప్పదు.

## ఓట్ల కోసమే.. సాధువులను బెదిరిస్తున్న మమత





ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మరియు మమ్మల్ని పురోగతి యొక్క కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ (ట్రెజరీ ఫండ్) తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్(బీజేడీ) ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృాఎద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృాఎద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దవు ఒడిశా అభివృాఎద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోడీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.




బుజ్జగింపు రాజకీయాల కోసమే పశ్చిమబెంగాల్ తృాఎణమూల్ (టీఎంసీ) గూండాలు సాధువులపై దాడులు చేస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. సోమవారం (మే20) పశ్చిమ బెంగాల్లోని జార్గ్రామ్లో జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ మాట్లాడారు. టీఎంసీ గూండాలు రామకృాఎష్ణ మిషన్పై దాడి చేశారు. ఇది చేసింది తామేనని టీఎంసీ ప్రకటించడం సిగ్గుచేటు. సీఎం రామకృాఎష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ మఠాల సాధువులను బెదిరిస్తున్నారు. ఆదివారం రాత్ర జల్పాయ్గురిలోని రామకృాఎష్ణ మిషన్పై దాడి చేశారు. ఇలాంటి వాటిని బెంగాల్ ప్రజలు సహించరు. ఇస్కాన్, రామకృాఎష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంఘ్ సంస్థలు సేవ, విలువలకు నిదర్శనం, కానీ సీఎం మమతా బెనర్జీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం బహిరంగంగా వారిని బెదిరిస్తున్నారుఅని మోదీ మండిపడ్డారు. కాగా.. ప్రతీ ఎన్నికల సమయంలో ప్రధాని తన తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవారు. కానీ, 2022లో ఆమె కన్నుమూసిన సంగతి తెలిసిందే. తన తల్లిని గుర్తు చేసుకుంటూ.. అమ్మ ఆశీర్వాదం లేకుండా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నా. ఈ రోజు 140 కోట్ల మంది భారతీయులు, లక్షలాది మంది తల్లుల దీవెనలు నాకున్నాయి. వారు నాపై చూపే అభిమానం, ప్రేమలే అండగా ఉన్నాయి అని భావోద్వేగానికి గురయ్యారు.



## పిటిఐ ఇంటర్వ్యూలో



సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోన్న భాజపా .. ముమ్మర ప్రచారం చేస్తోంది. విపక్ష పార్టీలను ఎండగడుతోంది. ఈ క్రమంలో పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఇదే అంశంపై మాట్లాడారు. ఈసందర్భంగా తన తల్లి హీరాబెన్ను గుర్తు చేసుకున్న ఆయన.. ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స పొందారని వెల్లడించారు. అసలు ఈ బ్రాండ్ అంటే ఏమిటో.. అది ఎలా పనిచేస్తుందో నాకు తెలియదు. ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారు. 13 ఏళ్ల ముఖ్యమంత్రిగా పని చేశా. పదేళ్లుగా ప్రధానిగా ఉన్నా.. నా తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదు. నా జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు అని ప్రధాని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎం తనపై చేసిన ఆరోపణలను ప్రధాని గుర్తు చేసుకున్నారు. మోదీకి 250 జతల దుస్తులు ఉన్నాయంటూ మాజీ సీఎం అమర్సిన్హా చౌధరీ ఆరోపించారు. అది నా రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద ఆరోపణ. అది తప్పైనప్పటికీ.. నాపై వచ్చిన ఆరోపణలను అంగీకరిస్తున్నట్లు నాడు ఓ బహిరంగ సభలో చెప్పాను. రూ. 250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా? అని ప్రజలను అడిగాను. ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాడంటూ ముక్తకంఠంతో నినదించారు. ఆ తర్వాత నాపై ఆరోపణలు చేసే ధైర్యం ప్రత్యర్థులు చేయలేదు అని మోదీ పేర్కొన్నారు. కాగా, ఓ ఎన్నికల ప్రచార ర్యాలీలో మాట్లాడుతూ రామకృాఎష్ణ మిషన్, భారత్ సేవాశ్రమ్ సంస్థలకు చెందిన సాధువులు బీజేపీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారని మమతా బెనర్జీ విమర్శించారు. అయితే మమత వ్యాఖ్యలను రెండు సంస్థలకు చెందిన సాధువులు ఖండించారు.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో 9391618181**



# టైటిల్ గెలిచిన సాత్విక్-చిరాగ్ షెట్టి

పారిస్ ఒలింపిక్స్కు ముందు భారత బ్యాడ్మింటన్ డబుల్స్ స్టార్స్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ షెట్టి దుమ్మురేపారు. అసాధారణ ప్రదర్శనతో థాయ్లాండ్ ఓపెన్ టైటిల్ గెలిచారు. ఆదివారం జరిగిన పురుషుల డబుల్స్ ఫైనల్స్లో ప్రపంచ మూడో ర్యాంకర్లు సాత్విక్-చిరాగ్ 21-15, 21-15 తేడాతో చెన్ బో యంగ్-లియు యి(చైనా)పై విజయం సాధించారు. పురుషుల డబుల్స్లో భారత డబుల్స్ జోడీకి ఇది 9వ బీడబ్ల్యూఎఫ్ టైటిల్ కావడం విశేషం. ఈ సీజన్లో ఇది రెండో టైటిల్. మార్చిలో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ను గెలిచిన సాత్విక్-చిరాగ్.. ఆ తర్వాత మలేసియా సూపర్ 1000, ఇండియా సూపర్-750 టోర్నీల్లో రన్నరప్గా నిలిచారు.

ఒక్క గేమ్ కూడా కోల్పోకుండా ఫైనల్కు దూసుకొచ్చిన సాత్విక్-చిరాగ్ అదే జోరును టైటిల్ ఫైట్లోనూ కొనసాగించారు. 5-1తో తొలి గేమ్ను మొదలుపెట్టిన సాత్విక్ ద్వయాన్ని ఆరంభంలో చైనీస్ జంట నిలువరించింది. 39 షాట్ల ర్యాలీని గెలిచి స్కోర్ను 7-7తో సమం చేసింది. అదే జోరులో 10-7తో ముందంజ వేసినా సాత్విక్-చిరాగ్ బుల్లెట్స్ లాంటి రిటర్న్లో కట్టిపడేశారు.

14-11 లీడ్తో సునాయసంగా గేమ్ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్లో 8-3తో ఆధిక్యంలో నిలిచిన భారత జోడీ.. అదే జోరును కొనసాగించి గేమ్తో పాటు మ్యాచ్ను కైవసం చేసుకున్నారు.



# ధోనీ రిటైర్మెంట్ నేను ఒప్పుకోను

## మరో సీజన్ ఆడాలి: అంబటి రాయుడు

చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ప్లేయర్, టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ మరో సీజన్ ఆడాలని ఆ జట్టు మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు అన్నాడు. ధోనీ ఐపీఎల్ రిటైర్మెంట్ను తాను ఒప్పుకోనని, అతను ఇలా వెనుదిరగడం తనకు నచ్చడం లేదని చెప్పాడు. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా శనివారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)తో జరిగిన డూ ఆర్ డై మ్యాచ్లో సీఎస్కే 27 పరుగుల తేడాతో ఓటమిపాలై ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ మ్యాచ్లో సీఎస్కేను ప్లే ఆఫ్స్ చేర్చేందుకు ధోనీ ఆఖరి వరకు కష్టపడ్డాడు. యశ్ దయాల్ బౌలింగ్లో భారీ సిక్సర్ బాది ఆశలు రేకెత్తించాడు. కానీ ఆ మరుసటి బంతికే క్యాచ్ ఔట్గా వెనుదిరిగాడు. ఈ మ్యాచ్ అనంతరం ధోనీ.. ప్రత్యర్థి ఆటగాళ్లకు కనీసం షేక్ హ్యాండ్ కూడా ఇవ్వకుండా డ్రెస్సింగ్ రూమ్లోకి పరుగెత్తాడు. ఓటమి బాధను తట్టుకోలేకనే ధోనీ అలా చేశాడనే అభిప్రాయం వ్యక్తమైంది. ఈ సీజన్లో చెన్నైలోని చెపాక్ మైదానం వేదికగా జరిగే ఫైనల్లో ఆడి ఘనంగా ఆటకు వీడ్కోలు పలకాలని ధోనీ భావించాడు. కానీ ఆర్సీబీ అతని ఆశలపై నీళ్లు చల్లింది. సీఎస్కే పరాజయంతో తీవ్ర భావోద్వేగానికి గురైన అంబటి రాయుడు.. ఉబికి వస్తున్న దు:ఖాన్ని ఆపుకోలేకపోయాడు. చేతులు అడ్డు పెట్టుకొని ముఖం దాచుకున్నాడు. అనంతరం స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడిన రాయుడు.. ధోనీ మరో సీజన్ ఆడాలని సూచించాడు. 'ధోనీ మరో సీజన్ ఆడాలి. ఇది ఏ మాత్రం అతని చివరి మ్యాచ్ కాకూడదు. ఇలా అతను ఆటకు వీడ్కోలు పలకడం బాలేదు. వచ్చే సీజన్ ఆడి ఐపీఎల్ టైటిల్ గెలవాలి. ధోనీలాంటి ఆటగాడు, మనిషి.. తరానికి ఒక్కరు ఉంటారు.'అని రాయుడు చెప్పుకొచ్చాడు. రిటైర్మెంట్కు సంబంధించి ధోనీ ఎలాంటి ప్రకటన చేయలేదు. సీఎస్కే మేనేజ్మెంట్ కూడా స్పందించలేదు. కానీ అతని వయసు రీత్యా అతను వచ్చే సీజన్ ఆడటం కష్టంగా కనిపిస్తోంది. పైగా అప్కమింగ్ సీజన్లో మెగా వేలం జరగనుంది. ఒక్క సీజన్ కోసం ధోనీని రిటైన్ చేసుకుంటే సీఎస్కే టీమ్కు తీవ్ర నష్టం జరుగుతోంది. ఈ క్రమంలోనే ధోనీ చివరి మ్యాచ్ ఆడేసాడనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# చరిత్ర సృష్టించిన సన్రైజర్స్ హైదరాబాద్



సన్రైజర్స్ హైదరాబాద్ చరిత్ర సృష్టించింది. టీ20 క్రికెట్ చరిత్రలోనే సింగిల్ ఎడిషన్ టోర్నీలో 160 సిక్స్లు బాదిన జట్టుగా సన్రైజర్స్ హైదరాబాద్ నిలిచింది. ఈ క్రమంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) రికార్డును అధిగమించింది. 157 సిక్సలతో ఈ జాబితాలో అగ్రస్థానంలో ఉన్న ఆర్సీబీని సన్రైజర్స్ హైదరాబాద్ వెనక్కి నెట్టింది. ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా పంజాబ్ కింగ్స్తో ఉప్పల్ వేదికగా ఆదివారం జరిగిన తమ చివరి లీగ్ మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ ఈ ఫీట్ సాధించింది. ఈ మ్యాచ్లో మొత్తం 14 సిక్స్లు బాదిన సన్రైజర్స్ ఓవరాల్గా 160 సిక్సల మార్క్ను అందుకుంది. అభిషేక్ శర్మ 6 సిక్స్లు బాదగా.. రాహుల్ త్రిపాఠి రెండు, నితీష్ కుమార్ రెడ్డి మూడు, హెన్రీచ్ క్లాసెన్ రెండు, అబ్దుల్ సమద్ ఓ సిక్సర్ కొట్టారు. ఈ జాబితాలో సన్రైజర్స్ హైదరాబాద్(160) తర్వాత ఆర్సీబీ(157), సీఎస్కే(145-ఐపీఎల్ 2018), సర్రే టీమ్(144- టీ20 బ్లాస్ట్ 2023), కేకేఆర్ (143-కేకేఆర్(ఐపీఎల్ 2019) జట్లు వరుసగా కొనసాగుతున్నాయి.

సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున ఓ సీజన్లో అత్యధిక సిక్స్లు బాదిన బ్యాటర్గా అభిషేక్ శర్మ నిలిచాడు. తాజా సీజన్లో అతను 41 సిక్స్లు బాదాడు. హెన్రీచ్ క్లాసెన్ 33 సిక్స్లు కొట్టగా.. డేవిడ్ వార్నర్(ఐపీఎల్ 2016), ట్రావిస్ హెడ్ 31 సిక్సలతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. ఓ ఐపీఎల్ సీజన్లో అత్యధిక సార్లు 200 ప్లస్ రన్స్ చేసిన జట్టుగానూ సన్రైజర్స్ గుర్తింపు పొందింది. ఈ సీజన్లో మొత్తం 6 సార్లు 200 ప్లస్ రన్స్ చేసిన సన్రైజర్స్, ముంబై ఇండియన్స్(2023), కేకేఆర్, ఆర్సీబీ సరసన నిలిచింది.

ఈ మ్యాచ్లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 214 పరుగులు చేసింది. ఓపెనర్ ప్రభ్సిమ్రాన్ సింగ్(45 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్సలతో 71) హాఫ్ సెంచరీతో రాణించగా.. అథర్వ టైడ్(27 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సలతో 46), రిలీ రోసౌ (24 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సలతో 49) తృటిలో అర్ధ శతకాలు చేజార్చుకున్నారు. చివర్లో జితేశ్ శర్మ(15 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్సలతో 32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. సన్రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో టీ నటరాజన్ రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, విజయ్కాంత్ వియాస్కంత్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం లక్ష్యచేధనకు దిగిన సన్రైజర్స్ హైదరాబాద్ 19.1 ఓవర్లలో 6 వికెట్లకు 215 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. అభిషేక్ శర్మ(28 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సలతో 66), హెన్రీచ్ క్లాసెన్(26 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సలతో 42 ) సత్తా చాటారు. రాహుల్ త్రిపాఠి(18 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సలతో 33), నితీష్ కుమార్ రెడ్డి(25 బంతుల్లో ఫోర్, 3 సిక్సలతో 37) కీలక ఇన్నింగ్స్ ఆడారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో అర్ష్దీప్ సింగ్, హర్షల్ పటేల్ రెండేసి వికెట్లు తీయగా.. శశాంక్ సింగ్, హర్ప్రీత్ బ్రార్ తలో వికెట్ పడగొట్టారు.

# క్రికెటర్లకు ప్రైవసీ లేకుండా పోయింది



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. బీసీసీఐ అధికారిక బ్రాడ్కాస్టర్ స్టార్ స్పోర్ట్స్పై ఆగ్రహం వ్యక్తం చేశాడు. తన మాటలను రికార్డ్ చేయవద్దని చెప్పినా స్టార్ స్పోర్ట్స్ వినలేదని, తన ప్రైవసీకి భంగం కలిగేలా ప్రసారం చేసిందని మండిపడ్డాడు. స్నేహితులు, సహచర ఆటగాళ్లతో సరదాగా జరిపే సంభాషణలను రికార్డ్ చేయడం ద్వారా ఆటగాళ్లు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్లేయర్లకు ప్రైవసీ లేకుండా పోయిందని రోహిత్ శర్మ ఎక్స్ వేదికగా ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యూస్ కోసం ఇలాంటి పనులు చేస్తే ఏదో ఒక రోజు అభిమానులు, క్రికెటర్లు, క్రికెట్ మధ్య ఉన్న విశ్వాసం దెబ్బ తింటుందని హెచ్చరించాడు.

'క్రికెటర్లకు ప్రైవసీ లేకుండా పోయింది. ట్రైనింగ్ లేదా మ్యాచ్ జరిగే రోజుల్లో సహచర ఆటగాళ్లు, స్నేహితులతో సరదాగా మాట్లాడుతున్న మాటలను రికార్డ్ చేస్తున్నారు. ఇది ఆటగాళ్ల గోప్యత, స్వేచ్ఛను హరిస్తోంది. నా మాటలను రికార్డ్ చేయవద్దని స్టార్ స్పోర్ట్స్ను కోరినప్పటికీ.. నా ప్రైవసీకి భంగం కలిగించే విధంగా ఆ వీడియోను ప్రసారం చేశారు. ప్రత్యేకమైన కంటెంట్, వ్యూస్ల కోసం ఇలాంటి పనులు చేస్తే ఏదో రోజు ఆటగాళ్లు, అభిమానులు, క్రికెట్ మధ్య ఉన్న విశ్వాసాన్ని దెబ్బ తీస్తోంది.'అని రోహిత్ శర్మ ఆవేదన వ్యక్తం చేశాడు.

# ముంబై ఇండియన్స్ ఆటగాళ్లకు నీతా అంబానీ కీలక సందేశం

- ఈసారి ఐపీఎల్లో ముంబై ఇండియన్స్ ఘోర ప్రదర్శన
- లీగ్ దశ నుంచే ఇంటిదారి పట్టిన ముంబై
- పొట్టి ప్రపంచకప్కు ఎంపికైన రోహిత్, హార్దిక్, సూర్య, బుమ్రా
- ఈ నలుగురికి ఆల్ ది బెస్ట్ చెప్పిన నీతా అంబానీ

ఈసారి ఐపీఎల్లో ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబై ఇండియన్స్ జట్టు ఘోరమైన ప్రదర్శన కారణంగా లీగ్ దశ నుంచే ఇంటిముఖం పట్టింది. ఆడిన 14 మ్యాచుల్లో కేవలం నాలుగింటిలోనే విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలలో అట్టడుగున నిలిచింది. కెప్టెన్సీ మార్పు ఆ జట్టుపై తీవ్ర ప్రభావాన్ని చూపించిందనేది క్రీడా విశ్లేషకుల మాట. కొత్త సారధి హార్దిక్ పాండ్యా జట్టును నడిపించడంలో విఫలమయ్యాడు. వ్యక్తిగతంగానూ



పాండ్యా రాణించలేకపోయాడు. గుజరాత్ టైటాన్స్ (జీటీ) ను రెండుసార్లు ఫైనల్కి తీసుకెళ్లిన అతడు.. ముంబైకి వచ్చేసరికి కెప్టెన్గా పూర్తిగా తేలిపోయాడు. దీంతో ముంబైకి ఈ సీజన్లో ఘోర పరాభవం తప్పలేదు. ఇదిలాఉంటే.. వచ్చే నెలలో జరగనున్న టీ20 వరల్డ్కప్ కోసం ముంబై జట్టు నుంచి నలుగురు ప్లేయర్లు ఎంపికయిన విషయం తెలిసిందే. రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా పొట్టి ప్రపంచకప్కు సెలక్ట్ అయ్యారు. హిట్మ్యాన్ సారథ్యంలోనే టీమిండియా వరల్డ్కప్ ఆడనుంది. ఈ క్రమంలో తమ జట్టు సభ్యులకు ఎంఐ ఓనర్ నీతా అంబానీ కీలక సందేశం ఇచ్చారు. నీతా అంబానీ మాట్లాడుతూ.. ఈ ఐపీఎల్ సీజన్ మనకు చాలా నిరుత్సాహకరంగా ముగిసింది. మనం అనుకున్న విధంగా అన్నీ జరగవు. ఇప్పటికీ నేను ముంబై ఇండియన్స్కు అతిపెద్ద అభిమానిని. ఈ జట్టు జెర్సీని ధరించడాన్ని గౌరవంగా భావిస్తానని ఆమె అన్నారు.

# కేకేఆర్కు ఫిల్ సాల్ట్ దూరం దూరం

ఐపీఎల్ 2024 సీజన్లో కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్) కీలక పోరుకు సిద్దమైంది. అసాధారణ ప్రదర్శనతో టేబుల్ టాపర్గా నిలిచిన కేకేఆర్.. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరిగే క్వాలిఫయర్-1లో సన్రైజర్స్ హైదరాబాద్తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్లో విజయం సాధించి ఎలాంటి రిస్క్ లేకుండా ఫైనల్ చేరాలని కేకేఆర్ భావిస్తోంది. 11 మ్యాచ్లో 9 విజయాలతో పూర్తి ఆధిపత్యం చెలాయించిన కేకేఆర్.. ప్లే ఆఫ్స్లోనూ అదే జోరును కొనసాగించాలనుకుంటుంది. అయితే కేకేఆర్ ఆడాల్సిన చివరి రెండు లీగ్ మ్యాచ్లు వర్షం కారణంగా రద్దయ్యాయి. దాంతో ఆ జట్టుకు రెండు వారాలుగా మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా పోయింది. అంతేకాకుండా కేకేఆర్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ కీలక మ్యాచ్లకు దూరమయ్యాడు.

**ఫిల్ సాల్ట్ ఔట్ :** పాకిస్థాన్తో టీ20 సిరీస్ నేపథ్యంలో ఈ ఇంగ్లండ్ బ్యాటర్ స్వదేశం పయనమయ్యాడు. దాంతో అతని స్థానంలో కేకేఆర్ అఫ్గాన్ ఓపెనర్ రెహ్మనుల్లా గుర్బాజ్తో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టులో ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదు. పిచ్కు అనుకూలించే అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుండటం కేకేఆర్కు కలిసొచ్చే అంశం. అంతేకాకుండా మెంటార్గా గౌతమ్ గంభీర్ ఉండటం ఆ జట్టుకు వెయ్యి ఏనుగుల బలం. పరిస్థితులకు తగ్గట్లు వ్యూహాలు రచించడంతో గంభీర్ దిట్ట. అతని మార్గదర్శకత్వంలోనే కేకేఆర్ వరుస విజయాలతో టేబుల్ టాపర్గా నిలిచింది. లీగ్ దశలో సన్రైజర్స్ హైదరాబాద్తో జరిగిన రెండు మ్యాచ్లోనూ కేకేఆర్ విజయం సాధించింది.

**భీకరంగా బ్యాటింగ్ లైనప్ :** ఫిల్ సాల్ట్ దూరమైనా కేకేఆర్ బ్యాటింగ్ లైనప్ భీకరంగా ఉంది. సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, నితీష్ రాణా, ఆండ్రీ రస్సెల్ సూపర్ ఫామ్లో ఉన్నారు. రింకూ సింగ్ కూడా తన బ్యాటింగ్కు పని చెప్పితే కేకేఆర్కు తిరుగుండదు.



హర్షిత్ రాణా, మిచెల్ స్టార్క్, ఆండ్రీ రస్సెల్తో పేస్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. స్పిన్నర్లు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తీలకు తిరుగు లేదు. తుది జట్టులోని ఆటగాళ్లంతా సమష్టిగా రాణిస్తే కేకేఆర్ సునాయస విజయాన్ని అందుకోనుంది. వైభవ్ అరోరాను ఇంపాక్ట్ ప్లేయర్గా ఆడించే ఛాన్స్ ఉంది. హెడ్ టు హెడ్ రికార్డ్లోనూ సన్రైజర్స్పై కేకేఆర్దే పై చేయి కావడం గమనార్హం. ఇరు జట్లు ఇప్పటి వరకు 29 మ్యాచ్లు ఆడగా.. కేకేఆర్ 17, సన్రైజర్స్ 9 మ్యాచ్లో గెలుపొందాయి. ఓ మ్యాచ్ ఫలితం తేలలేదు.

కేకేఆర్ తుది జట్టు(అంచనా)

రెహ్మనుల్లా గుర్బాజ్(కీపర్), సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, నితీష్ రాణా, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్దీప్ సింగ్, మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తీ

# వ్యూహాత్మక మార్పు..

## కేకేఆర్తో తలపడే సన్రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు ఇదే



ఐపీఎల్ 2024 సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ కీలక పోరుకు సిద్దమైంది. టేబుల్ టాపర్ కోల్కతా నైట్రైడర్స్తో మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న మ్యాచ్లో సన్రైజర్స్ హైదరాబాద్ అమీతుమీ తేల్చుకోనుంది. అసాధారణ ప్రదర్శనతో పాటు అదృష్టం కూడా కలిసి రావడంతో సన్రైజర్స్ హైదరాబాద్ పాయింట్స్ టేబుల్లో రెండో స్థానంలో నిలిచి క్వాలిఫయర్-1 మ్యాచ్కు సిద్దమైంది. ఈ మ్యాచ్లో ఎలాగైనా గెలిచి ఫైనల్ చేరాలని ఆరెంజ్ ఆర్మీ భావిస్తోంది. మరోవైపు తిరుగులేని ప్రదర్శనతో టేబుల్ టాపర్గా నిలిచిన కేకేఆర్.. అదే జోరులో సన్రైజర్స్ను ఓడించి ఫైనల్ బెర్త్ను దక్కించుకోవాలనుకుంటుంది. లీగ్ దశలో ఇరు జట్ల మధ్య జరిగిన రెండు మ్యాచ్లో కేకేఆర్ విజయం సాధించింది. అయితే ఈ రెండు మ్యాచ్లు హోరా హోరీగా సాగడం గమనార్హం.

**వ్యూహాత్మక మార్పు..**

ఈ క్రమంలోనే క్వాలిఫయర్-1 కూడా థ్రిల్లర్గా సాగుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. అహ్మదాబాద్ పిచ్ గురించి ప్యాట్ కమిన్స్కు మంచి అవగాహన ఉంది. ఇదే వికెట్పై అతను ఆసీస్కు వరల్డ్ కప్ అందించాడు. ఈ క్రమంలోనే క్వాలిఫయర్-1కు అతను వ్యూహాత్మక మార్పులు చేసే అవకాశం ఉంది. అహ్మదాబాద్ పిచ్ స్పిన్కు అనుకూలించే అవకాశం ఉండటంతో టీమ్ కాంబినేషన్లో పెద్దగా మార్పులు చేయకపోయినా.. బెంచ్కే పరిమితమైన న్యూజిలాండ్ విధ్వంసకర ఆల్రౌండర్ గ్లేన్ ఫిలిప్స్ను రంగంలోకి దించే అవకాశం ఉంది. ఈ సీజన్లో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ ఆడని అతన్ని ఔటాఫ్ సిలబస్గా బరిలోకి దింపవచ్చు.

ఎక్స్ట్రా పేసర్ కావాలనుకుంటే..

ఎక్స్ట్రా పేసర్ కావాలనుకుంటే మాత్రం మార్కో జాన్సెన్ బరిలోకి దిగుతాడు. తుది జట్టులో మార్పులు చేయాలనుకుంటే విజయకాంత్ వియాస్కాంత్పై వేటు పడుతోంది. లేదంటే విన్నింగ్ కాంబినేషన్ను కొనసాగించే అవకాశం ఉంది. ఓపెనర్లుగా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్ ఆడనుండగా.. రాహుల్ త్రిపాఠి, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, అబ్దుల్ సమద్, షెహ్బాజ్ అహ్మద్ మిడిలార్డర్లో ఆడనున్నారు. ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, నటరాజన్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు. అయితే ట్రావిస్ హెడ్, నటరాజన్లను ఇంపాక్ట్ ప్లేయర్లుగా వాడుకోనున్నారు. ఉనాద్కత్ను జట్టులోకి తీసుకుంటే సన్వీర్ సింగ్ ఉద్వాసనకు గురవుతాడు.

సన్రైజర్స్ హైదరాబాద్ తుది జట్టు(అంచనా)

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, రాహుల్ త్రిపాఠి, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రీచ్ క్లాసెన్, షెహ్బాజ్ అహ్మద్, అబ్దుల్ సమద్, సన్వీర్ సింగ్, ప్యాట్ కమిన్స్, భువనేశ్వర్ కుమార్, విజయకాంత్ వియాస్కాంత్/గ్లేన్ ఫిలిప్స్/మార్కో జాన్సెన్

ఇంపాక్ట్ ప్లేయర్: నటరాజన్



# క్వాలిఫయర్-1 వర్షంతో రద్దయితే ?

ఐపీఎల్ 2024 సీజన్ తుది దశకు చేరుకుంది. 70 మ్యాచ్ల లీగ్ దశ విజయవంతంగా ముగిసింది. మంగళవారంతో ప్లే ఆఫ్స్కు తెరలేవనుంది. పాయింట్స్ టేబుల్లో టాప్-4లో నిలిచిన కోల్కతా నైట్రైడర్స్(కేకేఆర్), సన్రైజర్స్ హైదరాబాద్(), రాజస్తాన్ రాయల్స్(), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) ప్లే ఆఫ్స్కు అర్హత సాధించాయి. టాప్-2లో నిలిచిన కేకేఆర్, ఎస్ఆర్హెచ్ మంగళవారం తొలి క్వాలిఫయర్ మ్యాచ్ ఆడనున్నాయి. బుధవారం జరిగే ఎలిమినేటర్లో రాజస్థాన్ రాయల్స్, ఆర్సీబీ తలపడనున్నాయి. ఈ రెండు మ్యాచ్లకు అహ్మదాబాద్లోని నరేంద్రమోదీ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. అయితే గత 8 లీగ్ మ్యాచ్లో మూడు వర్షంతో రద్దయ్యాయి. కేకేఆర్, రాజస్థాన్ రాయల్స్ మధ్య జరగాల్సిన చివరి మ్యాచ్ కూడా వర్షంతో తుడిచి పెట్టుకుపోయింది. ఈ క్రమంలోనే ప్లే ఆఫ్స్ మ్యాచ్లు వర్షంతో రద్దయితే ఏం చేస్తారు? అనే ప్రశ్న అభిమానులను వెంటాడుతోంది. ప్లే ఆఫ్స్కు రిజర్వ్ డే ఉందా..? ఉంటే ఆ రోజు కూడా మ్యాచ్ జరగకపోతే ఫలితాన్ని ఎలా నిర్ణయిస్తారు..? సూపర్ ఓవర్స్ టై అయితే ఏం చేస్తారు అనే సందేహాలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు.

**ప్లే ఆఫ్స్కు రిజర్వ్ డే:** ఐపీఎల్ 2024 సీజన్లో నాలుగు ప్లే ఆఫ్స్ మ్యాచ్లకు రిజర్వ్ డే కేటాయించారు. షెడ్యూల్ తేదీల్లో వర్షంతో మ్యాచ్ రద్దయినా రిజర్వ్ డే పూర్తి మ్యాచ్ ఆడిస్తారు. అంతేకాకుండా ప్లే ఆఫ్స్ మ్యాచ్లో ఫలితాన్ని తేల్చేందుకు రెండు గంటల ఎక్స్ట్రా టైమ్ ఉంటుంది. సాధారణ లీగ్ మ్యాచ్లో ఈ టైమ్ గంటనే. కానీ ప్లే ఆఫ్స్లో రెండు గంటలు ఆలస్యంగానైనా ఓవర్లను కుదించి ఫలితాన్ని తేల్చే ప్రయత్నం చేస్తారు. అప్పటికీ మ్యాచ్ సాధ్యం కాకపోతే రిజర్వ్ డే పూర్తి మ్యాచ్ ఆడిస్తారు.

రిజర్వ్ డే కూడా రద్దయితే : ఇక రిజర్వ్ డే కూడా వర్షం లేదా ఇతర కారణాల వల్ల మ్యాచ్ రద్దయితే.. పాయింట్స్ టేబుల్ ప్రకారం విజేతను నిర్ణయిస్తారు. ఉదాహరణకు సన్రైజర్స్ హైదరాబాద్, కేకేఆర్ మ్యాచ్ రిజర్వ్ డే కూడా సాధ్యం కాకపోతే.. టేబుల్ టాపర్ అయిన కేకేఆర్ ఫైనల్ చేరుతోంది.

సూపర్ ఓవర్ టై అయితే : ప్లే ఆఫ్స్ మ్యాచ్లో ఇరు జట్ల స్కోర్లు టై అయితే సూపర్ ఓవర్ ఆడిస్తారు. సూపర్ ఓవర్ కూడా టై అయితే నిర్ణీత సమయంలో ఫలితం తేలే వరకు సూపర్ ఓవర్స్ నిర్వహిస్తారు. అప్పటికీ ఫలితం తేలకపోతే.. పాయింట్స్ టేబుల్లో టాప్లో ఉన్న టీమ్ను విజేతగా ప్రకటిస్తారు. అహ్మదాబాద్ వేదికగా జరిగే రెండు ప్లే ఆఫ్స్ మ్యాచ్లకు వర్ష సూచన అయితే లేదు.

# ఎన్టీఆర్ దేవర.. బర్త్‌డే స్పెషల్ సాంగ్

మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా మూవీ దేవర. ప్రపంచ స్థాయిలో బజ్ క్రియేట్ చేస్తున్న సినిమా ఇది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్గా నటిస్తుండగా బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో మెప్పించనున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతోంది దేవర. ఫస్ట్ పార్టు షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ, మలయాళంలో చిత్రాన్ని అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. మే 20న ఎన్టీఆర్ పుట్టిన రోజు సందర్భంగా దేవర చిత్రం నుంచి తొలి పాటను మేకర్స్ విడుదల చేశారు. ఫియర్ సాంగ్ అంటూ రిలీజైన ఈ పాటను సరస్వతీపుత్ర రామజోగయ్యశాస్త్రి రాశారు. పాటలో లైన్స్ ఎన్టీఆర్ పోషించిన పవర్ఫుల్ పాత్రలోని గర్జనను తెలియజేస్తున్నాయి. యంగ్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుద్ రవిచందర్ సంగీత సారథ్యం వహించటమే కాకుండా పాటను అద్భుతంగా పాడారు. దేవర-లార్డ్ ఆఫ్ ఫియర్గా పాట నెక్స్ట్ లెవల్ ఎలివేషన్ ఇస్తోంది. అలాగే పాటలోని ఎన్టీఆర్ గ్లింప్స్ అభిమానులకు, సినీ ప్రేక్షకులకు మంచి కిక్కు ఇస్తున్నాయి.

**ఎన్టీఆర్..నీల్**

ప్రపంచ వ్యాప్తంగా మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు.



అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు.



ఎన్టీఆర్ నీల్ అనే వర్కింగ్ టైటిల్తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఎప్పుడో వచ్చేసింది. దీనిపై ఫ్యాన్స్ సహా అందరిలోనూ భారీ అంచనాలున్నాయి. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది.

## రాజు యాదవ్ అందరినీ అలరిస్తుంది
## పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి



బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్మిష్మ డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. తాజాగా గెటప్ శ్రీను, పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారిని కలిశారు. ఈ సందర్భంగా 'రాజు యాదవ్' టీంకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని పంచుకున్నారు మెగాస్టార్ చిరంజీవి. "గెటప్ శ్రీను.. ఈ పేరు తలచుకోగానే జబర్దస్త్ లో రకరకాల గెటప్పులు, హావభావాలు, గొంతులు, యాస మార్చి నటిస్తూ నవ్వించే నటుడు మన కళ్ళముందు కనబడతాడు. ఈ తరం కామెడీ నటుల్లో నాకు ఇష్టమైన నటుడు గెటప్ శ్రీను. ఇప్పుడు తను హీరోగా వస్తున్న సినిమా రాజు యాదవ్. ట్రైలర్ చూశాను. చాలా బావుంది. కొత్తదనం కనిపించింది. శ్రీను చూపించిన అభినయం మనల్ని నవ్విస్తుంది, కవ్విస్తుంది, వినోదం పంచుతుంది. శ్రీనుని చూస్తుంటే నాకు గతంలో కామెడీ హీరో చలం గారు గుర్తుకువస్తారు. చలం గారిని ఆంధ్ర దిలీప్ కుమార్ అని పిలిచేవారు. మన గెటప్ శ్రీను కూడా నాకు అలానే అనిపిస్తారు. గెటప్ శ్రీను ప్రతిభకు హద్దులు లేవని అనిపిస్తుంటుంది. మే 24న విడుదలయ్యే రాజు యాదవ్ చిత్రం మీ మెప్పు పొందుతుందని, తను హీరోగా మీ మన్ననలని అందుకుంటాడని నేను ఆశిస్తున్నాను. ఈ సందర్భంగా నిర్మాతలకు, దర్శకుడు కృష్ణమాచారికి, యూనిట్ అందరికీ నా అభినందనలు, శుభాకాంక్షలు. శ్రీను ఆల్ ది వెరీ బెస్ట్'అని తెలియజేశారు మెగాస్టార్ చిరంజీవి.

## ప్రముఖ నిర్మాత, సినీ పాత్రికేయుడు బి.ఎ.రాజు 3వ వర్ధంతి



బి.ఎ.రాజు...సినీ జర్నలిస్టుగా, పి ఆర్ ఓగా, పత్రిక..వెబ్సైట్ అధినేతగా,నిర్మాతగా తనదైన స్థానాన్ని సంపాదించుకున్న వ్యక్తి. తెలుగు సినీ పరిశ్రమలో 40 ఏళ్ళ పాటు నెంబర్ వన్ స్థానంలో చక్రం తిప్పటం ఆయనకే సాధ్యమైంది. సూపర్స్టార్ కృష్ణ నుంచి అందరి అగ్ర హీరోలతో పని చేసిన అనుభవం ఆయనకే సొంతం. అందరినీ కలుపుకునిపోతూ వివాదాలకు దూరంగా ఉంటూ అజాత శత్రువగా తనదైన మార్క్ క్రియేట్ చేశారు బి.ఎ.రాజు. సూపర్ స్టార్ కృష్ణ వద్ద పబ్లిసిటీ వ్యవహారాలను చూసే పి ఆర్ ఓ గా సినీ కేరీర్ ని ఆరంభించిన బి.ఎ.రాజు ఆ తరువాత ఆయన ప్రోత్సహంతోనే సినీ పాత్రికేయుడిగా రాణించారు. ఆంధ్ర జ్యోతి, జ్యోతి చిత్ర, ఉదయం, శివరంజని, వంటి దిన వార పత్రికలలో వివిధ హోదాలలో పనిచేసిన పిమ్మట తన సతీమణి బి జయ సహచర్యంతో 1994 లో సూపర్ హిట్ వార పత్రిక స్థాపించి, తెలుగు సినీ వార్తాపత్రికలలో సంచలనం సృష్టించారు. ఆయన మరణం వరకు ఒక్క సంచిక మిస్సవకుండా 27 సంవత్సరాలపాటు పత్రికను దిగ్విజయంగా నిర్వహించారు. అంతే కాకుండా క్రేజీ వరల్డ్ అనే మరో మ్యాగజైన్ను కూడా దశాబ్దకాలం పాటు సక్సెస్ఫుల్గా నడిపిన ఘనత ఆయనకే సొంతం. కేవలం సినీ జర్నలిస్టుగానే కాకుండా అగ్ర దర్శకులకు, హీరోలకు, హీరోయిన్లకు గైడ్ లైన్స్ ఇస్తూ వారి సినీ కెరీర్ కి మార్గదర్శకుడిగా నిలిచారు.

## టుక్ టుక్ ఫస్ట్‌లుక్ ఆవిష్కరణ



చిత్రవాహిని మరియు ఆర్వైజి బ్యానర్లు తమ తాజా చలన చిత్రం టైటిల్ టుక్ టుక్ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని శ్రీ రామనవమి సందర్భంగా విడుదల చేశారు. విచిత్రమైన ఆటో ఈ పోస్టర్ చాలా ఆకర్షణీయంగా ఉంది. చూడడానికి ఏదో ఫాంటసీ చిత్రాన్ని తలపించేలా పోస్టర్ లుక్ ఉంది. సుప్రీత్ సి.కృష్ణ దర్శకత్వం వహించిన, ఈ టుక్ టుక్ ఒక ఆహ్లాదకరమైన సినిమాటిక్ అను భూతిని అందిచేలా ఉంది. హీరోలు హర్ష రోషన్, కార్తికేయ దేవ్, స్టీవెన్ మధులు ఓ ఆటో బొమ్మను ఎంతో ఆసక్తిగా చూస్తుండడం ప్రత్యేకంగా కనిపిస్తోంది. అసలు ఆ ఆటో ఏమిటి? ఈ ఆటోకు ఈ చిత్ర కథలో ఉన్న ప్రాధాన్యం ఏమిటి? అనే ఆసక్తిని వీక్షకులకు కలిగిస్తోంది. ఇందుకు సంబంధించిన వివరాలు తెలుసుకోవాలంటే.. రాబోయే రోజుల్లో మేకర్స్ ఇచ్చే అప్‌డేట్స్ వరకూ ఊపిరి బిగబట్టుకుని వెయిట్ చేయాల్సిందే. తాజాగా విడుదల చేసిన పోస్టర్లో ఉన్న కంటెంట్‌ను బట్టి ఈ కథ ఒక గ్రామం నేపథ్యంలో సెట్ చేయబడిరది అని అర్థమౌతుంది. అనేక ఫాంటసీ ఎలిమెంట్స్ కూడా ఈ పోస్టర్లో కనిపిస్తున్నాయి.

## గుడ్ బ్యాడ్ అగ్లీ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

స్టార్ హీరో అజిత్ కుమార్తో భారతీయ చలనచిత్ర పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకమైన నిర్మాణ సంస్థలలో ఒకటైన మైత్రీ మూవీ మేకర్స్ రూపొందిస్తున్న బిగ్గెస్ట్ ఎంటర్ టైనర్ గుడ్ బ్యాడ్ అగ్లీ. ఈ తెలుగు-తమిళ ద్విభాషా చిత్రానికి ఆదిక్ రవిచంద్రన్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవలే హైదరాబాద్ లో మొదలైన ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఫ్యాన్స్‌కి బిగ్ సర్ ప్రైజ్ ఇచ్చారు. గుడ్ బ్యాడ్ అగ్లీ ఫస్ట్ లుక్ ని విడుదల చేశారు. టైటిల్ కి తగ్గట్టు అజిత్ ని మూడు డిఫరెంట్ వేరియేషన్స్ లో పవర్ ఫుల్ గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది. ఫస్ట్‌లుక్‌లో వైబ్రెంట్ అవుట్ ఫిట్స్, చేతినిండా టాటూస్, షేడ్స్ ధరించి ఎదురుగా వున్న వెపన్స్ తో అమెజింగ్ గా కనిపించారు అజిత్. మూడు లుక్స్‌లో మూడు డిఫరెంట్ వేరియే షన్స్‌తో మెస్మరైజ్ చేశారు. సినిమాపై చాలా క్యురియాసిటీ పెంచిన ఈ పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.



## బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి ఫస్ట్ లుక్



యంగ్ ట్యాలెంటెడ్ దీక్షిత్ శెట్టి హీరోగా అభిషేక్ ఎమ్ దర్శకత్వంలో తెలుగు- కన్నడ బైలింగ్వల్ గా ఓ క్రైమ్ కామెడీ థ్రిల్లర్ రూపొందుతోంది. బృందా ఆచార్య హీరోయిన్ గా నటిస్తున్నారు. శ్రీ దేవి ఎంటర్టైనర్స్ బ్యానర్ పై హెచ్ కె ప్రకాష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' అనే క్యాచి టైటిల్ ని ఖరారు చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్ లో హీరో దీక్షిత్ శెట్టి గన్ షూట్ చేస్తూ, కాలికి టైగర్ మాస్క్ పెట్టుకొని కనిపించడం ఆసక్తికరంగా వుంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమా పై చాలా క్యురియాసిటీని పెంచింది. ఈ చిత్రానికి జుధాన్ శ్యాండీ సంగీతం అందిస్తున్నారు. అభిషేక్ జే డీవోపీగా పని చేస్తున్నారు.

## మిరాయ్ బ్లాక్ స్వోర్డ్ గ్లింప్స్ లాంచ్



రాకింగ్ స్టార్ మనోజ్ మంచు ఎనిమిదేళ్ల విరామం తర్వాత వెండితెరపై మ్యాసీవ్‌గా కమ్ బ్యాక్ ఇస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం 'మిరాయ్'లో తన లేటెస్ట్ అవతార్తో సూపర్ హీరో యూనివర్స్ ని 'ది బ్లాక్ స్వోర్డ్'గా రిడిఫైన్ చేశారు. తేజ సజ్జా ది సూపర్ యోధగా నటిస్తున్న ఈ చిత్రానికి కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి విశ్వ ప్రసాద్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తునారు. మనోజ్ మంచు పుట్టినరోజు సందర్భంగా గ్రాండ్



రివీల్లో, మేకర్స్ మంచు మనోజ్ ది బ్లాక్ స్వోర్డ్ ఫస్ట్ లుక్ గ్లింప్స్ లాంచ్ చేశారు. ఈ గ్లింప్స్ లో మంచు మనోజ్ను మునుపెన్నడూ చూడని ఇంటెన్స్, పవర్ ఫుల్ అవతార్లో కనిపించారు, ఒక స్ట్రేంజ్ వెపన్ తో ఊచకోత కోయడం నెక్స్ట్ లెవల్ లో వుంది. తన కమాండింగ్ ప్రజెన్స్, అతని పాత్ర బలం, బ్లాక్ స్వోర్డ్ కథనంలో ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది. పోనీటైల్, స్టైలిష్ గడ్డంతో పొడవాటి జుట్టుతో, మనోజ్ పరిచయ సన్నివేశంలో లాంగ్ కోట్లో డెడ్లీగా, అదే సమయంలో అల్ట్రా-ఫ్యాషన్గా కనిపించారు. ఆ తర్వాత టీ-షర్ట్తో బ్లేజర్లో మరొక యాక్షన్-ప్యాక్డ్ సీక్వెన్స్ వచ్చింది. ఈ పాత్ర చిత్రానికి కొత్త కోణాన్ని జోడించి, నటుడిగా అతని వెర్సటాలిటీ, అంకితభావాన్ని చూపించింది. అతని పాత్ర యొక్క ప్రయాణం ప్రేక్షకులని లీనం చేస్తూ, సినిమా మొత్తం ప్రభావాన్ని పెంచుతుంది

## భారతీయుడు 2... ముంబై స్టార్ ప్రమోషన్స్



యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో అగ్ర నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్‌తో పాటు ప్రముఖ నిర్మాణ సంస్థ రెడ్ జెయింట్ బ్యానర్‌పై సుభాస్కరన్ నిర్మిస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం భారతీయుడు 2. వీరిద్దరి కాంబినేషన్లో 1996లో విడుదలైన బాక్సాఫీస్ దగ్గర సరికొత్త రికార్డులను క్రియేట్ చేసిన ఇండి యన్ చిత్రాన్ని భారతీయుడుగా విడుదల చేసింది. ఆ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు భారతీయుడు2 రూపొందుతోన్న సంగతి తెలిసిందే. భారతీయుడు సీక్వెల్ అంటే ఎలాంటి అంచనాలుంటాయో వాటిని మించేలా డైరెక్టర్ శంకర్ భారతీయుడు 2ను విజువల్ వండర్‌గా ఆవిష్కరిస్తున్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే స్వాతంత్ర్య సమరయోధుడు సేనాపతిగా కమల్ హాసన్ పవర్‌ఫుల్ పెర్ఫామెన్స్ ఇవ్వటానికి రెడీ అయ్యారు. ఈ సినిమా శర వేగంగా రూపొందుతోంది. జూలై సినిమాను తెలుగు, తమిళ, హిందీ భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. లేటెస్ట్‌గా ముంబైలోని స్టార్ స్పోర్ట్స్ ఛానల్‌లో భారతీయుడు2 ప్రమోషన్స్‌ను వినూత్నంగా ప్రారంభించటం విశేషం. అలాగే జూన్ 1న చెన్నైలో ఈ మూవీ ఆడియో వేడు కల ప్రముఖుల సమక్షంలో భారీ ఎత్తున నిర్వ హించనున్నారు. మన దేశాన్ని అవినీతి క్యాన్సర్‌లా పట్టి పీడిస్తోంది. దీన్ని రూపుమాపటానికి సేనాపతి ఈ సీక్వెల్‌లో ఏం చేశారనేది అందరిలో ఆసక్తిని పెంచుతోంది.



## రెండు రాష్ట్రాల్లో బిగ్ బ్రదర్



అక్కడొకడుంటాడు, మధురపూడి గ్రామం అనే నేను, రాఘవ రెడ్డి చిత్రాలతో రివార్డులు, అవార్డులు దండిగా పొందిన బహుముఖ ప్రతిభా శాలి శివ కంఠంనేని టైటిల్ పాత్రలో దర్శక సంచలనం గోసంగి సుబ్బారావు దర్శకత్వంలో రూపొందిన బిగ్ బ్రదర్ ఈనెల 24న రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ ఎత్తున విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ప్రి-రిలీజ్ వేడుక నిర్వహించి, చిత్ర విజయంపై పూర్తి నమ్మకం వ్యక్తం చేసింది. ఈ వేడుకలో హీరో శివ కంఠంనేని, నిర్మాత ఆర్.వెంకటేశ్వరరావు, దర్శకులు గోసంగి సుబ్బారావు, చిత్ర సమర్పకులు జి.రాంబాబు యాదవ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఘంటా శ్రీనివాసరావు, ఈ చిత్రంలో నటించిన గుండు సుదర్శన్, రాజేంద్ర, ప్రముఖ నటులు మురళీమోహన్, అశోక్ కుమార్, నిర్మాతల మండలి అధ్యక్షులు దామోదర్ ప్రసాద్, సీని యర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ప్రభు పాల్గొన్నారు. తెలుగులో పలు చిత్రాలు రూపొందించి భోజపురిలో వరుస విజయాలతో దూసుకుపోతున్న గోసంగి సుబ్బారావు రీ-ఎంట్రీ ఇస్తూ తెరకెక్కించిన బిగ్ బ్రదర్‌లో సక్సెస్ కళ పుష్కలంగా కనబడుతోందని, హీరో శివ కంఠంనేని ఈ చిత్రంతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాలని మురళీమోహన్ పేర్కొన్నారు.

## గం..గం..గణేశా ట్రైలర్ లాంఛ్

ఆనంద్ దేవరకొండ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ గం..గం..గణేశా. ఆనంద్ సరసన ప్రగతి శ్రీవాస్తవ, నయన్ సారిక హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాను హై-లైఫ్ ఎంటర్ టైన్ మెంట్ పతాకంపై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు. ఉదయ్ శెట్టి ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గం..గం..గణేశా ఈ నెల 31న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు



ఈ సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు వంశీ పైడిపల్లి మాట్లాడుతూ - బేబి సినిమా ట్రైలర్ ను ఇక్కడే విడుదల చేశాం. అది జూలై నెల అప్పుడు వర్షం పడింది. ఇప్పుడు మే నెల. ఈ రోజు కూడా వర్షం పడింది. బేబి లాంటి సక్సెస్ గం గం గణేశాతో ఆనంద్‌కు దక్కాలని కోరుకుంటున్నా. విజయ్ దేవరకొండ ఫ్యామిలీ నుంచి వచ్చాడు తనకు హీరోగా చేయడం ఈజీ అని అనుకుంటారు. కానీ ఆ బ్యాగేజ్ మోయడం ఆనంద్‌కు కష్టం. దొరసాని, మిడిల్ క్లాస్ మెలొడీస్, పుష్పక విమానం చూశాక కుర్రాడు ఫర్వాలేదు అనుకున్నారు. కానీ సాయి రాజేశ్ చేసిన బేబితో ఆనంద్ కు బ్లాక్ బస్టర్ దక్కింది. ఆ సినిమాలో ఆనంద్ పర్ ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ముఖ్యంగా ఓ రెండు సీన్స్ లో సూపర్బ్ అనిపించాడు.

## తుఫాన్ టీజర్ లాంఛ్



వైవిధ్యమైన చిత్రాలతో సౌత్ ఆడియెన్స్‌కు దగ్గరైన హీరో విజయ్ ఆంటోనీ తుఫాన్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. రీసెంట్‌గా ఆయన లవ్ గురు సినిమా తెలుగులో మంచి సక్సెస్ సాధించింది. తుఫాన్ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి. ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. ఈ సంస్థ గతంలో విజయ్ ఆంటోనీ హీరోగా రాఘవన్, హత్య సినిమాలను నిర్మించింది. పొయెటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్‌లో తుఫాన్ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజయ్ మిల్టన్. తనను చిన్న చూపు చూసే సమాజం భవితను మార్చిన ఓ వ్యక్తి కథ ఇది. ప్రస్తుతం తుఫాన్ సినిమా చిత్రీకరణ తుది దశలో ఉంది. ఓ దీవి నేపథ్యంగా సాగే ఈ సినిమా షూటింగ్‌ను అండమాన్, డయ్యూ డమన్ లలో జరిపారు. త్వరలోనే ఈ సినిమాను గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఈ నెల 29న తుఫాన్ సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నారు.

## మల్లె మొగ్గ సినిమా సక్సెస్ మీట్, తథాస్తు మూవీ పోస్టర్ లాంఛ్



కన్నా నాగరాజు సమర్పణలో హెచ్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రామ్ తేజ్, వర్షిని, మౌనిక హీరో హీరోయిన్లుగా తోట వెంకట నాగేశ్వరరావు స్వీయ నిర్మాణ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం మల్లె మొగ్గ. ఇటీవలే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో నిర్వహించడంతో పాటు రామ్ తేజ్ హీరోగా ఈ సంస్థ నిర్మిస్తున్న కొత్త సినిమా తథాస్తు పోస్టర్ లాంఛ్ చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చంద్రమహేశ్ మాట్లాడుతూ - మల్లె మొగ్గ విజయంవంతం కావడం సంతోషంగా ఉంది. దర్శకుడు తోట వెంకట నాగు తన జీవితంలో చూసిన ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ సినిమాను రూపొందించాడు. హీరో రామ్ తేజ్ ఎనర్జిటిక్ గా నటించాడు. మంచి కంటెంట్ ఉన్న చిన్న సినిమాలు తప్పకుండా ఆదరణ పొందుతాయి. మల్లె మొగ్గ సినిమా ఆ విషయాన్ని మరోసారి ప్రూవ్ చేసింది. ఈ సినిమా టీమ్ కు నా కంగ్రాట్స్ చెబుతున్నా అన్నారు. నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ - మల్లె మొగ్గ సినిమాకు ప్రేక్షకాదరణ దక్కుతోందని మూవీ టీమ్ చెబుతుండటం హ్యాపీగా ఉంది. ఏటా విడుదలయ్యే సినిమాల్లో 5 శాతం సక్సెస్ అవుతున్నాయి.

## ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ లో మెప్పించాలని ఉంది - దేవయాని శర్మ



సైతాన్, సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లతో తెలుగు ప్రేక్షకుల అభిమానం పొందిన యంగ్ హీరోయిన్ దేవయాని శర్మ. డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్ లతో ఆమె నటిగా మంచి గుర్తింపు పొందింది. దర్శకుడు మహీ వి రాఘవ్ రూపొందించిన సూపర్ హిట్ వెబ్ సిరీస్ సేవ్ ది టైగర్స్ 2 సిరీస్ దేవయాని శర్మకు ఫేమ్ తీసుకొచ్చింది. ఇలాగే ఛాలెంజింగ్ క్యారెక్టర్స్ లో నటిస్తూ ప్రేక్షకాభిమానం పొందాలని కోరుకుంటున్నట్లు చెబుతోంది దేవయాని శర్మ. దేవయాని శర్మ స్పందిస్తూ - నటిగా నా ప్రతిభను గుర్తించి సైతాన్, సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్ లలో మంచి రోల్స్ ఇచ్చిన దర్శకుడు మహీ వి రాఘవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నా. ఈ సిరీస్ లలో నా నటనకు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇలాంటి మరిన్ని మంచి అవకాశాలు అందుకోవాలని ఉంది. ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ నటిగా ప్రూవ్ చేసుకోవాలని కోరుకుంటున్నా. ప్రస్తుతం కొన్ని ఎగ్జైటింగ్ ప్రాజెక్ట్స్ కు డిస్కషన్స్ జరుగుతున్నాయి అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.